JESUS REDEEMS MINISTRIES

# యవ్వనస్థుల ప్రపంచం

ఏప్రిల్ 2024

ఎన్ని ప్రయత్నములు చేసినను విజయము పొందుకొనలేదా, అభివృద్ధి దొరకలేదా.... నీవు

# నమ్మకమును

## కోల్పోవద్దు!







## ప్రధాన ద్వారము

# నమ్మకముతో వేచియుండు!



అందరివలెనె తనయొక్క 10వ తరగతి చదువును పెద్ద లక్ష్యముతో, ప్రారంభమునుండే భాగ చదవవలెను అని తలంచి Time table వేసి చదువుటకు సిద్ధముగా ఉన్నటువంటి విద్యార్థిణి, మొదటి రోజే ఇంట్లో కళ్ళుతిరిగి పడిపోయెను. వెంటనే వైద్యశాలకు తీసుకొని వెళ్లినప్పుడు అక్కడ ఒక దిగ్భ్రాంతి వేచియుండినది. "మెదడు నాడిలో రక్తము గడ్డకట్టినట్లు కనబడుచున్నది, 5% మాత్రమే మెదడు పనిచేయును, ఎక్కువగా Strain చేస్తే బాధించబడుతుంది. కాబట్టి పుస్తకమును తీసి చదవనే కూడదు" అని డాక్టర్లు చెప్పేశారు. దీని ఫలితంగా ఎక్కువగా మాత్రలు తీసుకొన్నందువలన ఎప్పుడు నిద్ర, మత్తు అని పాఠశాలకే వెళ్లలేకుండా, 9వ తరగతిలో ప్రథమ విద్యార్థిణిగా ఉన్నవ్యక్తి ఇప్పుడు "చదవ గలుగుతుందా?" అన్నటువంటి పరిస్థితికి వచ్చేసింది. ఈ పరిస్థితిలో 10వ తరగతి Public Exam ఎలా రాసేది? పాఠశాలలోని ఉపాధ్యాయులును, "నీవు పరీక్ష వ్రాయ వద్దు" అని చెప్పేశారు. కారణం ఈ విద్యార్థిణీ exam వ్రాసి fail అయినట్లయితే పాఠశాలకు 100% Result బాధించబడుతుంది. కాబట్టి మిక్కిలి సొమ్మసిల్లి పోయింది ఆ కుమార్తె. ఒక రోజు గ్రంథమును చదువుచున్నప్పుడు, యేసు 5 రొట్టెలు 2 చేపలు పెంపొందించి 5000 మందికి పోషించిన అద్భుతమును చదివినప్పుడు, ఇదే విధంగా నా యొక్క 5% మెదడు పనితీరును యేసయ్య ద్వారా ఆశీర్వదించి, అద్భుతముగా పెంపొందించుటకు అగును అని విశ్వాసముతో ప్రార్థించి ముగించుటకు ప్రారంభించింది. జనవరి నెల పుస్తకములను తీసి, ప్రార్థించి, అన్ని పుస్తకములోను, "నన్ను బలపరచువాని యందు నేను సమస్తము చేయగలను" అని విశ్వాసముతో వ్రాసింది. మిక్కిలి వేదన మరియు బలహీనత మధ్యలోను యేసయ్య తనకు అనుగ్రహించిన బలముతో అన్ని పరీక్షలను వ్రాసింది. Result వచ్చింది. ఏమి ఆశ్చర్యం! ఈ కుమార్తె School first, అది మాత్రమే కాకుండా Hindi subjectలో District 3rd rank తీసి, పాఠశాలకే గర్వమును తీసుకొచ్చింది. నేడు డాక్టర్ పట్టాతో శ్రేష్టతను పొంది, పలువురు యవ్వనస్థుల మధ్యలో తనను సాక్ష్యముగా నిలిపుకొని యేసు అనబడే రక్షకుని యొక్క సువార్తను ప్రకటించే పెద్ద పనిని చేయుచున్నారు.



నాకు ప్రియమైన యవ్వనస్థులారా!
నేడు వివిధ ఓటములు, నష్టములను చూసి సొమ్మసిల్లి పోయియున్నారా?
లేచుటకే కాదు అన్నటువంటి నిర్ణయమునకు వచ్చియున్నారా?
'ఎన్ని ప్రయత్నములు చేసినను విజయము దొరకలేదే, ఎంత నమ్మకముతో ఉన్నాను హెచ్చుదల రాలేదే' అని మనస్సు విరిగి పోయిన మిమ్మల్ని చూసి దేవుడు చెప్పుచున్నాడు,
"నిశ్చయముగా ముగింపు కలదు, నీ నమ్మకము వృధాకాదు". దేవుడు మీ కొరకు ఉంచియున్న శ్రేష్టము, హెచ్చుదల మరియు ఆశీర్వాదం ఖచ్చితముగా మీకు వచ్చి చేరును.

**కాబట్టి విశ్వాసమును కొనసాగించి ప్రార్థించండి, పూర్తి బలముతో ప్రయత్నము చెయ్యండి, దేవుడు మిమ్మల్ని ఆశీర్వదించి హెచ్చించును! దేవుని కృప మీతో కూడ ఉండునుగాక!**

క్రీస్తు పరిచర్యలో
మోహన్ సి. లాజరస్

# ఎర్ర తివాచి



**యవ్వన సాధకులకు నా యొక్క ప్రియమైన శుభములు. ఈ ప్రపంచంలో జీవించే ప్రతి మనిషి జీవిత ప్రయాణం అద్భుతముగా ఏర్పరచబడదు. చక్కగా లేని జీవితమును మిక్కిలి అద్భుతముగా మార్చేవారే సాధకులు. అలా తన జీవితమును అద్భుతముగా మార్చిన ఒక సాధకుని యొక్క జీవితము ఇదిగో మీ ముందుంచుతున్నాం.**

కలకత్తాలో ఒక పేద కుటుంబములో జన్మించారు ఆసిప్ రహమాన్. తన యొక్క కళాశాల చదువును ముగించి మంచి ఉద్యోగము కొరకు అనేక స్థలములలో ఉద్యోగము కొరకు వెదకారు. కలకత్తాలో పార్క్ వీదిలోగల తివాచి అంగడి మీద ఆసిఫ్ యొక్క మనస్సు మళ్లింది. ఆ అంగడి బయట నిలబడి ఆశతో నిలబడుచున్నాడు. దీనిని చూచిన తివాచి అంగడి యజమాని ఆసిప్‌ని పిలిచి మాట్లాడి ఆయనకు మొదట పనిని ఇచ్చారు. అంగడిలో పనివాడిగా చేరి ఆసిప్ ప్రారంభములో వ్యాపార ప్రతినిధిగా ఇంటింటికి వెళ్లి తివాచిలను వ్యాపారము చేయునట్లు ఇచ్చేవాడు. దీని వల్ల ఆసిప్ శారీరకంగా మరియు మానసికంగా పలు సవాళ్లను ఎదుర్కొన్నారు. కాని ఆయన మనస్సు ధృఢమైన మనస్సుతో నేర్చుకొని తివాచి వ్యాపారములో నిపుణుడయ్యాడు.

2003వ సంవత్సరములో, న్యూయార్క్ కేంద్రముగా చేసికొనిన తివాచి సంస్థలో పనిచేసే అవకాశము ఆసిప్‌కు లభించింది. ఆ సంస్థలో 8 సంవత్సరములు పనిచేశారు. ఇటువంటి సమయములో, అంతర్జాతీయ నిబంధనలప్రకారము తివాచి వ్యాపారము శిక్షణ తీసుకున్న ఆసిప్, మంచి వ్యాపార సంబంధాలను ఏర్పరచుకున్నారు. దీని తరువాత తనయొక్క స్వంత వ్యాపారమును ప్రారంభించుటకు నిర్ణయించుకున్నారు. తరువాత తనవద్ద ఉన్న 35 లక్షలతో 'Insigne Carpets' అనబడే సంస్థను ప్రారంభించారు.

ఎన్ని అడ్డంకులు వచ్చినను దానిని ఎదుర్కొనుటకు ఆసిప్ సిద్ధముగా ఉన్నారు. ఈ రంగంలో తనకు గల విలువ, సంబంధాలు ఈ అడ్డంకులను అధిగమించుటకు సహకరించినది అనుచున్నారు ఆసిప్. కొద్ది రోజుల తరువాత సంస్థ ప్రారంభించినవెంటనే, ముంబయ్ తాజ్‌మహల్ ప్యాలస్ హోటల్‌లో నుండి ఆర్డర్ వచ్చింది. ఇది ఆయనకు పెద్ద సాధన. ఇంకా కొద్దికొద్దిగా అభివృద్ధి సాధించుటకు ప్రారంభించి సంస్థ పలు దేశములకు వ్యాపించింది. సంస్థ దేశము మొత్తములో గల చేనేత నిపుణులయొక్క సామర్థ్యమును ఉపయోగించి ప్రత్యేక పనిదిశగా అభివృద్ధి చెందినది.

ఈ పట్టువదలని తత్త్వము ఫలితముగా నేడు సంస్థ కాలక్షేపం, వైద్యం, సరఫరాలు అని పలు (Page No.23) రంగాలలో ఎదిగి పనితనము కలిగియున్నది. ఆసిప్ యొక్క సంస్థ La Samaritaine (Paris), The Pierre (New York), Wynn Casino (Las ragas), Salalah International Airport (Oman) వంటి స్థలములకు ఎర్ర తివాచిలను తయారుచేసి ఇచ్చియున్నది. Insigneయొక్క మిక్కిలి ప్రసిద్ధి చెందిన స్థలములలో కొన్ని అబుదాబిలో పడినది యువరాని వ్యక్తిగత ఎర్రతివాచినే అది.

వారియొక్క వినియోగదారులు Google, Luis Vuitton వంటి సంస్థలు కలవు. నేడు, Insigne Carpets ప్రపంచం మొత్తం 13 రూపకర్తలు మరియు 18 కార్యాలయములు కలిగిన బృందమును కలిగియున్నది. ఇండియా మరియు చైనాలో ఉత్పత్తి కేంద్రాలను కలిగియున్నది.

**దీనిని చదువుచున్న ప్రియమైన యవ్వనస్థులారా, ఈ భూమిమీద మనము జీవించే జీవితము సులభముకాదు. మనము సాధకులుగా ఎర్ర తివాచిమీద నడవవలెనంటే మొదటగా కఠినమైన మార్గములో నడవవలెను. నడిచేది మాత్రమే కాదు, ఆ మార్గములో ఎదుర్కొని ఆసిప్ వలె పోరాడి విజయబాటను ఏర్పరచవలెను.**

**సిద్ధముగా ఉండండి, ఎర్ర తివాచిపై నడుచుటకు...!**



# అవమానము అలంకారముగా మారినది!

క్రైస్తవ కుటుంబములో జన్మించి, చిన్న వయస్సులో సువార్తను ప్రకటించి ప్రజలను ఆదాయపరచుటలో, బాగా చదివి నేడు న్యాయవాదిగా అవతరించిన సహోదరి జాయ్ షా. ప్రభువు యొక్క పరిచర్యను చేయుచున్నారు. ప్రభువు వీరిని నడిపించిన మార్గములను గురించి వారితో అడిగి తెలుసుకుందామా!

## బాల్యము కుటుంబము

నేను తిరునెల్వేలి జిల్లాలోగల వీరవనళ్ళూరు అనబడే ఊరిలో ఒక క్రైస్తవ కుటుంబములో పుట్టి ఆత్మీయ జీవితములో పెంచబడ్డాను. నా తల్లిగారు ఉపాధ్యాయురాలుగా పనిచెయ్యుచు, గ్రామ పరిచర్య చెయుచున్నారు. విదేశములో ఉద్యోగము చేయుచుండిన నా తండ్రిగారు 2020వ సంవత్సరము తరువాత మాతో ఉన్నారు. నాకు సహోదరుడు ఒక సహోదరి ఉన్నారు. నా తల్లిగారు పరిచర్య చెయ్యడం వలన నేను కూడ అన్ని ప్రార్థనలోను కలుసుకునే దానిని. నా యొక్క 8వ వయస్సులో దేవుడు నన్ను తమయొక్క ఆత్మచేత నింపారు. 5వ తరగతి చదువుచున్నప్పుడు నేను నా యొక్క తరగతిలో అందరు విద్యార్థులకు సువార్తను ప్రకటించినందువలన 'ఇలా చెప్పకూడదు' అని నన్ను నా





ఉపాధ్యాయులు ఖండించారు. నా యొక్క స్నేహితురాలివద్ద యేసయ్యను చాటించినందువలన చెంప మీద దెబ్బలు తిన్నాను. కాని వారు కుటుంబముగా రక్షించబడ్డారు అన్నటువంటి విషయం కొన్ని సంవత్సరములకు తరువాత తెలిసినది అందుకు ప్రభువును స్తుతించుచున్నాను.

నేను 6వ తరగతి చదువుచున్నప్పుడు మా యొక్క ఆలయములో జరుపబడిన కూడికలో అన్యభాష మాటలను దేవుడు నాకు అనుగ్రహించారు. దాని తరువాత నా స్నేహితులు మరియు నా గ్రామమును గురించిన భారం ఎక్కువైనది. అనేక శిబిరాలలో మేము కుటుంబముగా కలుసుకొనేవారము. 2013వ సంవత్సరము మే నెల జరిగిన సేవకుల శిక్షణ శిబిరములో మోహన్ Uncle ప్రార్థన సమయములో "మీరు ఎక్కడ పరిచర్య చేయవలెను అనునది దేవుడు మీకు చూపిస్తారు" అని చెప్పి ఆ ప్రత్యక్షతను పొందుకొనువరకు ప్రార్థింపజేశారు. అప్పుడు దేవుడు నాకు. నేను ఎక్కడ పరిచర్య చేయవలెను అని మూడు గ్రామములను చూపించి దానికొరకు నన్ను అభిషేకం చేశారు.

## పరిచర్య బాట

పరిశుద్ధాత్మునితో కలిసి గ్రామములలో వెళ్ళి పరిచర్య చెయ్యుటకు ప్రారంభించాము. దేవుడు అన్నింటిని సఫలము కావించారు. అందులో ఒక గ్రామములో ప్రజలు మిక్కిలి ఆందోళనకారులు ఉన్నందువలన అక్కడ పరిచర్య చేయవలెను మిక్కిలి కఠిణముగా ఉండినది. కాని దేవునియొక్క నడిపింపుదలనుబట్టి వెళ్ళినందువలన ఎటువంటి కీడు మేము అక్కడ చూడలేదు. కొద్ది రోజులు గడచిన తరువాత కొన్ని వ్యతిరేకతలు లేచినది. ప్రార్థనలో ప్రభువుకు తెలియజేశాము, ప్రభువు యొక్క ఆలోచన చొప్పున మేము చేసినందువలన, ప్రభువు అన్ని ఆటంకములను మార్చి మేము ఆ గ్రామములో 2½ సంవత్సరములు పరిచర్య చేయుటకు కృపను ఇచ్చారు.



నా యొక్క పాఠశాల ప్రాయములో Sunday class పరిచర్య చెయ్యుచు వచ్చాను. దానితో పాటు ప్రభువు ప్రత్యేకించి చూపించే దుర్గములను బందించి ప్రార్థించుటకు ప్రార్థన నడక వెళ్లి వచ్చేదానిని. ఆ ప్రార్థన ద్వారా సాతాను యొక్క క్రియలు విరుగగొట్టబడుటను ప్రభువు మా కన్నులతో చూచునట్లు చేసి. కళాశాల చదివేటప్పుడు tuition తీసినప్పుడు, ప్రతిరోజు 3 కి.మీ సైకిళ్లులో వెళ్లి సువార్త పరిచర్యను చేయుటకు కృపను బలమును ఇచ్చారు. 2014వ సంవత్సరమునుండి క్రిస్మస్ రోజున Santaతో పాటు tracts మరియు cake ఇచ్చి అనేకులకు సువార్తను ప్రకటించుటకు ఇంతవరకు కృపను ఇచ్చి నడిపించుచు వచ్చుచున్నారు. అనేక కూడికలను సంయుక్తంగా చేసేందుకు దేవుడు కృపను ఇచ్చుచున్నారు.

## చదువు

నా యొక్క పదవతరగతిలో ఏదో ఒక పాఠములో 100/100 మార్కులు సాధించవలెను అని కోరిక ఉండేది. "ప్రభువు నీ కోరిక చొప్పున నీకు చేయును" అనబడే వాక్యమును బట్టి సైన్స్ పాఠములో 100/100 మార్కులు సాధించుటకు, 445/500 మార్కులు సాధించి దేవుడు నన్ను ఆశీర్వదించారు. నా సామర్థ్యముచేతనో, నేను చదువుటవలనో ఇది కలుగలేదు. పరీక్ష రోజులలో విడుదల మహోత్సవము వంటి కూడిక జరుపబడినది ఆ కూడికలో అన్ని పనులలోను ముగించి, రాత్రి 12 గంటలకు పైన వెళ్ళి పరీక్షకొరకు చదివేదానిని. ఆ ప్రయాసములను దేవుడు చూచి, ప్రభువు నాకు ఈ విజయమును అందించారు.

11వ తరగతిలో నేను ఏమి group తీసుకొనవలెనని దేవుని వద్ద అడిగినప్పుడు, computer science group తీసుకొన వలెనని దేవుడు ఆయన చిత్తమును బయలుపరచారు. కాని నేను నా కోరిక చొప్పున Biology గ్రూప్ తీసుకొని చదివినందువలన, అందులో చక్కగా ముగించి మంచి మార్కులు సాధించకుండా మిక్కిలి అవమానపడ్డాను.

దేవుని చిత్తముని దాటి నా స్వంత ఇష్టముచేత నడుచుకొన్నందువలన ఇటువంటి ఫలితములు జరిగినవి. కాబట్టి "మీరు ఏమి చెప్పినను చేస్తాను" అని ప్రభువు క్షమాపణ అడిగి అప్పగించుకొని ప్రార్థించినందువలన, నా యొక్క 12వ తరగతిలో దేవుడు విజయమునను గ్రహించారు. కళాశాలలో నేను చదువవలెనని ప్రార్థించినప్పుడు "B.A History ఎంచుకొని చదువవలెనని ఆయన యొక్క చిత్తమును బయలుపరచారు. ప్రభువు యొక్క చిత్తముచొప్పున B.A History ఎంచుకొని చదువుటకును universityలో 4వ rank సాధించుటకును ప్రభువు సహకరించారు. దేవుని యొక్క చిత్తము చొప్పున నేను చదివినందువలన దేవుని నామము ఘనపరచబడినది.





UG చివరి సంవత్సరములో తదుపరి నేను పై చదువు చదవ వలెనా, లేదా ఉద్యోగమునకు వెళ్లవలెనా అని ప్రార్థించుచుండినప్పుడు, ఒక సేవకుని ద్వారా న్యాయవాద చదువును చదువ వలెనని నాతో మాట్లాడారు. దానిని దేవుని సన్నిధిలో ఉంచి వేచియుండి ప్రార్థించినప్పుడు ఎస్తేరు 10:3వ వాక్యమును బట్టి మాట్లాడి 'సమాధానముగా మాటలాడుచు, తన జనుల యొక్క క్షేమమును విచారించువాడు' అని మొర్దెకైకి చెప్పబడిన ఆ వాక్యమును బట్టి నీవు ఉజ్జీవపు రోజులలో సమాధానము కలుగుటకు మాట్లాడుదానివలే ఉండవలెనని నాతో మాట్లాడారు.

దాని ప్రకారముగానే తిరునల్వేలి law కళాశాలలో LLB చదువుటకు సహాయం చేసారు. ఇప్పుడు నేను LLB చదివి ముగించి 2023వ సంవత్సరము మొదలుకొని, తిరునల్వేలి జిల్లాలో గల ఆంబయ్ courtలో న్యాయవాదిగా practice చెయ్యుచున్నాను. దానితో పాటు అనేక సేవకులు మరియు ప్రార్థనలలో తప్పకుండా కలుసుకొని ప్రభువు కొరకు పార్ట్‌టైమ్‌గా పరిచర్య చేయుచున్నాను.

## ఉజ్జీవమునకు వెళ్లుటకు కోరుకొనుట!




నేను చదివినందువల్లనో నాయొక్క సామర్థ్యము చేతనో ఈ ఘనత నాకు కలుగలేదు. ప్రభువు యొక్క చిత్తమును ఆయన కోరుకున్నట్లు పరిశుద్ధాత్ముని నడిపింపుదలతో చేసినందువల్లనే, ఈ యొక్క ఘనతను ఇచ్చారు. మీరు కూడ ప్రభువు యొక్క పరిచర్యకొరకు ప్రథమ స్థానమునిచ్చి, చేయునప్పుడు ప్రభువు మీ యొక్క చదువును, భవిష్యత్తును ఆశీర్వదించును.

**ప్రియమైన యవ్వనస్థులారా! చిన్న వయస్సులో పరిచర్య చేసి పలు అవమానములను కలిగినను, పరిచర్యను కొనసాగించి నేడు ఒక ఘనమైన స్థానమును పొందుకొనుటకు జాయ్‌షావలన అవుతుంది అంటే మిమ్మల్ని కూడ ప్రభువు ఘనపరచుటకు ఆయన వలన అవుతుంది.**


IN ANDHRA PRADESH - KUPPAM...

## యవ్వనస్థుల ఉజ్జీవ కూడిక

Date: June 16, Sunday
Timings: 5 PM to 8 PM

Place: Christian Minority Hall, M.F.C. College Backside, Kuppam



Message & Prayer
Bro. Sam Jebaraj

సంప్రదించుట కొరకు: - 9962085523, 9492381258

# చిప్పలో ముత్యం



యవ్వన హృదయులకు నా యొక్క ప్రియమైన శుభములు. ఈ నెల చిప్పలో ముత్యం అనబడే సంచికలో మనము చూడబోయే వ్యక్తి ఒనేసిము

## ఒనేసిము

ఒనేసిము అనబడే వ్యక్తి ఒక బానిస. ఒనేసిము అనబడే పేరుకు అర్థం "భయపడువాడు". ఇతనిని గురించి కొలొస్సయులకు 4:9వ వాక్యములోను, అపోస్తలుడైన పౌలు ఫిలేమోనుకు వ్రాసిక పత్రికలో 1వ అధ్యాయము 10వ వచనములో వ్రాయబడియున్నది. కొలొస్సయుల పట్టణములో నివసించుచుండిన ఫిలేమోన్ అనబడే మనిషికి బానిసగా ఉండినవారు ఒనేసిము. అపోస్తలుడైన పౌలు ప్రసంగముచేత ఫిలేమోను రక్షించబడ్డారు. ఈ పరిస్థితిలో ఒనేసిము ఫిలేమోను ఇంట్లో ఉన్నటువంటి వస్తువులను తీసుకొని కొలొస్సయుల పట్టణములో ఉండే రోమాపట్టణమునకు పరుగెత్తి వచ్చేసారు. ఆ సమయములో అపోస్తలుడైన పౌలు రోమా పట్టణమును వదిలి చెరసాలలో ఉన్నారు. ఎలాగో ఒనేసిము పౌలును కలుసుకొని క్రీస్తు ప్రేమను తెలుసుకున్నారు.

ఒనేసీము క్రీస్తును తెలుసుకొనుటకు ముందుగా, ప్రయోజనములేని పనిమనిషి, బానిస, అన్యాయవంతుడు, ఋణగ్రస్తుడు. కాని క్రీస్తును తెలుసుకున్న తరువాత ఒనేసిము 'అపోస్తలుడైన పౌలు కనిన కుమారుడు, ప్రయోజనముకలవాడు, పౌలు హృదయమువలె ఉండువాడు, ప్రియమైన సహోదరుడు' వంటి పేర్లను పొందుకొని వేరే మనిషిగా మారాడు. అపోస్తలుడైన పౌలుయొక్క ప్రసంగము, దేవుని యొక్క ప్రేమ ఒనేసిమును సాక్షిగా మార్చినది. ఇందువల్లనే అపోస్తలుడైన పౌలు ఒనేసిముకొరకు ఒక ఉత్తరము వ్రాసి దానిని వాని చేతిలోనికిచ్చి ఫిలేమోనుకు ఇవ్వమన్నారు. అదే ఫిలేమోను పత్రిక. నేడు ఫిలేమోను పత్రిక మన చేతిలో ఉండుటకు ముఖ్యమైన కారణమే ఒనేసిము.

**దీనిని చదువుచున్నటువంటి యవ్వన హృదయుల్లారా, దేవుని యొక్క ప్రేమ ఒక మనిషిని ఎలా మార్చియున్నది చూడండి. క్రీస్తును ఎరుగుటకు ముందు ఉండిన ఒనేసిము యొక్క జీవితము ద్వేషించబడిన జీవితము. కాని క్రీస్తు యొక్క ప్రేమ అతనిని సేవకునిగా మార్చియున్నది. ఆయన ద్వారా నేడు ఫిలేమోను పత్రిక లభించియున్నది. మీ యొక్క జీవితము ఎలా ఉన్నది? ఒకవేళ క్రీస్తును ఎరిగిన పిమ్మటకూడ మారలేదంటే, ఈ రోజే ఒనేసీమువలె మారండి. యేసు క్రీస్తుకొరకు ఫలమునివ్వండి! ఉపయోగపడండి!**

Heart Beat



# నీ వల్ల అవుతుంది!

నేను ఒక మంచి కళాశాలలో UG చదువును చదివాను. MBA చదువును బాగా కొనసాగించి చదివాను. నేను చదివి ముగించి ఒక పెద్ద కంపెనీలో ఉన్నతమైన పదవిలో కూర్చొనుట నా యొక్క కల. కాని ఏ కంపెనీలోను నేను ఎదురు చూసిన జీతము దొరుకుటలేదు. ఇలా చాలా కంపెనీలలో, చాలా అవకాశములు జారవిడచాను. తరువాత సొంత కాలుమీద నిలబడుటకు వ్యాపారమును ప్రారంభించాను, కాని అందులోను ఎటువంటి ఫలితము లేకుండా నష్టం మాత్రమే పొందుకున్నాను. ప్రస్తుతం నా పై చదువులకొరకు తీసుకున్న Bank Loanను తీర్చలేకుండా, Business తీసుకున్న అప్పును తీర్చలేకుండా, మిక్కిలి ఇబ్బందికరమైన పరిస్థితిలో ఉన్నాను. నాకు ఏమి చేయవలెనని తెలియలేదు. దీనివలన ఎప్పటికప్పుడు మానసిక వ్యధకు లోనగుచున్నాను. మంచి జీతముతో ఉద్యోగమును చూసి, శ్రేష్టమైన స్థలములో ఉండవలెను అని తలంచినది తప్పా? ఎందుకు నాకు మాత్రం ఇలా జరుగుచున్నది. నేను శిఖరమును అధిరోహించుటకు ఏమి చెయ్యవలెను, సహాయం చెయ్యండి. – రాహుల్, బెంగళూరు.

ప్రియమైన తమ్ముడు రాహుల్, మీ యొక్క ఉత్తరము చదివేటప్పుడు కొంచెం వేదనకరముగాను, బాధగాను ఉన్నది. రాహుల్ మీ యొక్క ఉద్దేశం, ప్రణాళిక మిక్కిలి శ్రేష్టమైనదిగ ఉండినను, దాని యొక్క ఆచరణ పద్ధతి, ఆ ఉన్నతమునకు వెళ్లుటకొరకైన మార్గదర్శకమును చక్కగా లేనందువల్లన, లక్ష్యమును చేరుకొనలేదు.

మంచి కంపెనీలో ఉన్నతమైన పదవిలో కూర్చొనవలెను అన్నటువంటి తలంపు తప్పు కాదు. కాని ప్రారంభములోనే ఉన్నతమైన పదవికి వెళ్లవలెను అని తొందరపడినది కొంచెం తప్పుడైన చర్య. ఒక వేళ మీరు మీకు దొరికిన మొదటి ఉద్యోగములో చేరి, ఉద్యోగమును చేస్తూనే కొంచెం అనుభవమును పొందుకొనిన తరువాత వేరే కంపెనీలో వెళ్లియుండవచ్చును ఆ అనుభవము ద్వారా మంచి జీతం లభించి ఒక్కొక్క అడుగుగా అభివృద్ధి చెందియుండవచ్చును. ఆ అవకాశమును జారవిడుచుకున్నారు అన్నదే బాదపడవలసిన విషయము. రాహుల్, నేటి పరిస్థితిలో బాగ చదివిన పట్టభద్రులకు ఉద్యోగము దొరుకుట, వారికి ఇష్టమైన రంగములో ఉద్యోగము చేయుట అపూర్వమైనది. మీ యొక్క ఎదురుచూపునకు కంపెనీ, ఉద్యోగము కలుగదు. ఇంకా మీరు కోరుకున్న జీతము దొరకదు. ఒక కంపెనీలో ఉద్యోగమునకు అభ్యర్థిని ఎంపిక చేసేటప్పుడు, అనుభవము లేని Fresher'sకు జీతము తక్కువే, కాని అనుభవము సమర్థత ఎక్కువ ఉండేటప్పుడు జీతమును మీరు demand చెయ్యవచ్చును.

Biharకు చెందిన Babli Kumari ఒక సాధారణ Police Constableగ తనయొక్క ఉద్యోగమును ప్రారంభించారు. కాని ఉన్నతమైన పదవిలో కూర్చొనవలెను అన్నటువంటి ప్రయత్నముతో BPSC (Bihar Public Service Commission) Exam వ్రాసి, తనయొక్క 3వ attemptలో clear చేసి ఒక DSPగ రాణిస్తున్నారు. మొదటగా Short term goal – govt service, ఒక police constable అయ్యారు. రెండవదిగా, High position వెళ్లుటకు BPSC Exam వ్రాయుటకు ప్రయత్నించారు, మూడవసారి విజయమును సాధించారు.



రాహుల్, మన జీవితములో వెంటనే శిఖరమును అధిరోహించుటకు కుదరదు, ఒక సరైన అభివృద్ధిగా ఉండదు. ఇంకా మీకు అనుభవం లేని వృత్తిలో, ఎక్కువగా మూలధనము వెచ్చించి నష్టమును చవిచూసినది మీకు మరొక నష్టం. ఒక వృత్తిని చెయ్యుటకు ముందు దానిగురించి బాగ తెలుసుకొని తరువాతనే ఆ రంగంలో దిగవలెను. తొందరలో చేసె ఒక పని, పలు సందర్భాలలో ఆపదలో ముగియును.

ఓటములను మెట్టుగా చేసుకొని మీరు సాధించుటకు కొన్ని టిప్స్

**01** మొదటగా మీ CAREERలో మీరు ఏమి అగుటకు ఇష్టపడుచున్నారు అన్నది తెలుసుకొనవలెను.

**02** ఒక ఉద్యోగములో కూర్చొని అభివృద్ధి సాధించుటకు కోరినట్లయితే, అందులో కొన్ని సంవత్సరములు ఉండి, మొత్తము పనిని తెలుసుకొనండి, తరువాత ఒక్కొక్క మెట్టుగా అభివృద్ధి సాధించుటకు ప్రయత్నించండి.

**03** ఉద్యోగమునకు వెళ్లినట్లయితే జీతముకన్నా, అనుభవమును, విధివిధానాలను, నేర్చుకొనుటకు ప్రయత్నించవలెను.

**04** మీరు అవుతుంది అన్నటువంటి నమ్మకముతో ప్రయత్నించుటకు ప్రారంభించండి. మొదటగ ఒక ఉద్యోగములో కూర్చొని, అనుభవములను పొందుకొనుటకు ప్రయత్నించండి. తరువాత అభివృద్ధి వైపు వెళ్ళుటకు అవుతుంది.

నేడు పలు సాధనలను చేసిన అందరు భారీగ క్రిందికి జారుట, ఓటమిని, అవమానం, నింద, తృణీకరణ, నష్టం అనే అన్ని అడ్డంకులను దాటుకొని సాధన అన్నటువంటి విజయబాటలను ఎక్కి యున్నారు. కాబట్టి వరుస ఓటములను గురించి అవకాశములు లేకపోవుట గురించి సొమ్మసిల్లి పోవద్దు. వివాహమయ్యి, ఒక బిడ్డను ఉంచుకొనే పోలీసు ఉద్యోగమును చేసి, ఉన్నతమైన చదువును చదివిన ఒక మహిళ DSP గా మారి శిఖరమును అధిరోహించి సాధించుటకు అవుతుంది అంటే, మీ ద్వారా కూడ సాధించుటకు అవుతుంది అని నమ్మకముతో ప్రయత్నించండి.

ఖచ్చితముగా మీకు ఒక ముగింపు కలదు, మీ యొక్క ఓటమి విజయముగా మారును. ఇలా ఓటమిని చూసి సొమ్మసిల్లిపోయి, 'నేను ఉపయోగములేనివాడను, ఓడమి పాలయినవాడను' అని మీ మనస్సులో కృంగిపోయిన కూడ అనేకులను లేపి ప్రోత్సహించి, సాధింపజేసిన యేసు మీకు సహాయము చేయును. మీరు కూడ ఒక రోజుకి సాధకుని మారగలరు.

ప్రార్థనతో ప్రయత్నించండి. యేసు క్రీస్తు మీకు సహాయము చేయును.
మీ యొక్క నమ్మకము వ్యర్థము కానేరదు!

# నమ్మకమును కోల్పోవద్దు!



మనయొక్క జీవితములో ఏదైన సాధించవలెను అన్నటువంటి తలంపులు పనితనములు ఉన్నప్పుడు "మీ వల్ల అవుతుంది, ఇది నీకు అనవసరమైన పని" అని చెప్పి ముక్కు త్రాడు వేయుటకు అనేకులు వచ్చెదరు. ఇలా ఎంత మంది వచ్చి వ్యతిరేకముగా మాట్లాడినను మనము ఏమి చేయుటకు ఇష్టపడుచున్నామో, మన మనస్సు ఏమి చేయుటకు కోరుచున్నదో, వీటిలో స్పష్టమైన లక్ష్యములు, ప్రణాళికలు దానితోపాట మానసికధృఢత్వమును ఉంటేనే జీవితములో విజయమును పొందుకొనవచ్చును. మీ యొక్క పరిస్థితి ఏదైనను, నమ్మకమును కోల్పోకుండా ఉండినట్లయితే మీరు ఖచ్చితముగా జీవితములో విజయమును పొందుకొనవచ్చును.

విరుదునగర్ జిల్లా తిరుత్తాంగల్ అనబడే గ్రామములో జన్మించినవారు R.G.చంద్రకుమార్. కుటుంబ పరిస్థితిని బట్టి చదువును కొనసాగించలేకుండా తనయొక్క పాఠశాల చదువును మధ్యలోని వదిలివేసి. 1970వ సంవత్సరములలో సామాన్య ప్రజలకు మార్గదర్శకముగా ఉండిన Ice Creamను అందరికి అందించవలెను అనబడే ఉద్దేశము కోరిక ఇతనికి ఉండేది. తన చేతిలో ఉన్న కొంత ధనమును నమ్మకముతో పెట్టుబడిపెట్టి Ice-Cream తయారు చేసి వ్యాపారము చేయుటకు ప్రారంభించారు. కఠిణమైన శ్రమ మరియు పట్టు వదలనితత్త్వము Hatsun Agro Product Ltd., అనే కంపెనీని స్థాపించారు. దీని ద్వారా సామాన్య ప్రజలు Ice Cream తినవలెను అనే తలంపుతో ప్రారంభించబడిన Arun Ice Cream నేడు ఇండియా మొత్తం అన్ని వీధులలోను దొరుకుచున్నది. ఇదిమాత్రమే కాకుండా హాట్సన్ పెరుగు, ఐపోకో ఐస్క్రీమ్, ఆరోగ్య పాల్, HAP daily అని ఈ రంగంలో సాధిస్తూనే ఉన్నారు. తనయొక్క అభివృద్ధికి ఎన్నో ఆటంకములు సవాళ్లు వచ్చినను, నమ్మకము కోల్పోకుండా అభివృద్ధిని





కొనసాగిస్తూ జీవితములో విజయమును పొందుకొనుచున్నారు.

మీరు పాఠశాల లేదా కళాశాల చదువును ముగించి, జీవితములో తదుపరి అభివృద్ధికి ప్రయత్నించుచున్నప్పుడు ఈ సమయములో, అనేక ఆటంకములు పోరాటములు వచ్చినను కొంచెంకూడ మనస్సు తొట్రపడకుండా నమ్మకముతో మీ జీవితపు లక్ష్యమువైపు పరిగెత్తండి; ఖచ్చితముగా విజయమును పొందుకొనెదరు. ప్రభువే, "....నీయందు నేను నమ్మిక యుంచియున్నాను...... నేను నడువవలసిన మార్గము నాకు తెలియజేయుము." (కీర్తనలు 143:8) అని యేసు మీద నమ్మకముంచి ఆచరించుటకు ప్రారంభించండి, ఆయన మిమ్మల్ని చెయ్యి విడువడు.

దేవుని మీద నమ్మకముంచే ప్రజలు భాగ్యవంతులు, వారియొక్క నమ్మకము ఎన్నటికి వ్యర్థముకానేరదు అని లేఖనము చెప్పుచున్నది. జీవముగల దేవునిమీద ఉంచే నమ్మకము ఎన్నటికి మనలను సిగ్గుపరచనేరదు. "యెహోవాను నమ్ముకొనువాడు ధన్యుడు, యెహోవా వానికి ఆశ్రయముగా ఉండును." (యిర్మియా 17:7). తన జీవితమును గురించి మిక్కిలి ఎదురుచూపుతో ఉండే యోసెపు జీవితములో అన్ని వ్యతిరేకముగానే ఉండినది. తన స్వంత సహోదరులచేత ఐగుప్తు దేశమునకు అమ్మివేయబడినప్పుడు, అన్యాయముగా నింద మోపి చెరసాలలో వేయబడినప్పుడు, అతడు నమ్మకమును కోల్పోకుండా దేవుడిని విశ్వసించాడు. దేవుని మీద యోసేపు కలిగిన నమ్మకమే అతనిని చెరసాలలోనుండి ఐగుప్తు రాజభవనాన్నికి తీసుకొని వచ్చినది. ఎన్ని ఆటంకములు అవమానములు నిందలు వచ్చినను, అతడు దేవుని మీద కలిగియున్న నమ్మకమును వదలనే లేదు. ".... నా హృదయము ఆయనయందు నమ్మికయుంచెను గనుక నాకు సహాయము కలిగెను." (కీర్తనలు 28:7) అన్నటువంటి లేఖన వాక్యమును బట్టి యోసేపు తనయొక్క జీవితములో అన్ని పరిస్థితులలోను దేవుని మీద నమ్మకముంచి విజయమును సాధించాడు. పరిస్థితి ఎలాగుండినను మనస్సు తొట్రపడనీయకండి, యోసేపు వలె యేసయ్య మీద నమ్మకముంచండి. ఆయన ఖచ్చితంగా మిమ్మల్ని హెచ్చించును.

మీ భవిష్యత్తు, చదువు, ఉద్యోగము వీటన్నింటిలోను ప్రభువు తోడుగా నిలబడి మీకు సహాయము చెయ్యును. మీరు చెయ్యవలసినది ఒకట్టే, "నీ మార్గమును యెహోవాకు అప్పగింపుము నీవు ఆయనను నమ్ముకొనుము ఆయన నీ కార్యము నెరవేర్చును." (కీర్తనలు 37:5) అన్నటువంటి మాటను బట్టి మీ యొక్క జీవితమును పూర్తిగా ఆయన హస్తములో అప్పగించి నమ్మకముతో వేచియుండండి. ఆయన మీ యొక్క పరిస్థితులు అన్నింటిని మార్చి సఫలము నెరవేర్చును.

**నాకు ప్రియమైన యవ్వనస్థులారా, ఎటువంటి పరిస్థితులలోను మీ యొక్క నమ్మకమును కోల్పోకండి. నమ్మకముతో ఈ ప్రపంచములో ప్రతిరోజు పలురకాలైనటువంటి పోరాటములు మిమ్ములను చుట్టుముట్టవచ్చు, ఎటువంటి వ్యతిరేకమైన తలంపులకు స్థలమివ్వకుండా, "ఆయన వలననే నాకు నిరీక్షణ కలుగుచున్నది." (కీర్తనలు 62:5) అని దేవుని మీద నమ్మకముతో ఉండండి. ఆయన మిమ్ములను సిగ్గుపరచనియ్యడు!**



# భయపడకు విజయం నీదే!






“నేను భయపడక ఆయనను నమ్ముకొనుచున్నాను” (యెషయా 12:2).

2 దినవృత్తాంత్తములు 20వ అధ్యాయములో చదివేటప్పుడు, యెహోషాపాతు అనబడే రాజును గురించి వ్రాయబడియున్నది. యెహోషాపాతు రాజా దేవునికి భయపడి ప్రభువుకు ప్రియముగా జీవించుటకు తనను అప్పగించుకొని, ఇశ్రాయేలు దేశమును పరిపాలించుచున్నారు. హఠాత్తుగా ఒక రోజు ముగ్గురు రాజులు అతనికి వ్యతిరేకముగా ఏకమై మహా సైన్యముతో, ఇతనిని ఎదిరించి పడగొట్టుటకు యుద్ధము చేయుటకు బయలుదేరి వచ్చుచున్నారు. అది మహా సైన్యముగా ఉన్నందువలన వీరు వారితో యుద్ధం చేసి జయించుటకు వీలులేని ఆ పరిస్థితిని ఆయన తలంచుకున్నప్పుడు మొదటగా ఆయనలో ఒక భయము కలిగినది. “ఎలా ఇంత గొప్ప జనమును నేను జయించుటకు అవుతుంది? శత్రువులు దగ్గరికి వచ్చేశారు, యుద్ధము చెయ్యవలసినటువంటి ఆవశ్యకత ఏర్పడినది, మనము విజయమును పొందుకొనుటకు ఏమి చేసేది?” అని యెహోషాపాతు భయపడే పరిస్థితికి వచ్చేశారు, ఆయన ఉపవాసము చేసి ప్రార్థించుదాం అని తన దేశపు ప్రజలు అందరిని యెరూషలేములో కలిసి వచ్చునట్లు చేసారు.

వెంటనే విస్తారమైన ప్రజలు యెరూషలేములో కూడుకున్నారు. అందరు ఏకమనస్సుతో కలిసి ప్రార్థించారు. ‘మా మీదికి వచ్చు ఈ గొప్ప సైన్యముతో యుద్ధము చేయుటకును మాకు శక్తి చాలదు; ఏమి చేయుటకును మాకు తోచదు; నీవే మాకు దిక్కు అని ప్రార్థన చేసెను.’ (2 దినవృ. 20:12) అని యెహోషాపాతు ప్రభువును చూసి అద్భుతమైన ఒక ప్రార్థనను చేసారు. “మా కన్నులు మిమ్మల్ని చూచుచున్నవి, మీరు నాకు విజయమును అందిచగలరు; మీరు నాకు సహాయము చేయుటకు అవుతుంది; ఈ గొప్ప యుద్ధములో మీరు నాకు విజయమును అందించగలరు; నా బలముచేత కాదు, నా యొక్క ప్రయత్నముచేత కాదు; నా ద్వారా ఏమి చేయుటకు కాదు అన్నదానిని ఎరిగియున్నాను, కాని మీరు నాకు సహాయము చేయగలరు” అని ఆయన ప్రార్థనను చేయుచున్నాడు. ఆ ప్రార్థన విషయములను తలక్రిందులుగా మార్చి ప్రభువు అద్భుతముగా విజయమునుగ్రహించారు అని లేఖనములో వ్రాయబడియున్నది. ప్రభువు ఒక పెద్ద జయమును అనుగ్రహించారు.



యెహోషాపాతు ప్రార్థన చేసేంతవరకు ఆ భయము ఆయనలో ఉండినది. ఆ ప్రార్థనకు తరువాత ధైర్యముగా యుద్ధమును చేయుటకు బయలుదేరుచున్నాడు. ఎందుకనగా “ఈ సైన్యమునకు మీరు భయపడకుడి, జడియకుడి,” (2 దినవృత్త. 20:15) అని ప్రభువు



వాగ్దానము చేసారు. బయలుదేరి వచ్చియున్న ఆ పెద్ద సైన్యమును గురించి మీరు భయపడకుడి. మీకు వ్యతిరేకముగా యుద్ధం చేయుటకు వచ్చియున్న విస్తారమైన జనమును చూచి మీరు భయపడకుడి. అదే ప్రభువు చెప్పిన మొదటి మాట. భయమును మనస్సునుండి ప్రభువు తీసివేసారు.



మీరు వ్రాయబోవు, వ్రాసిన పరీక్ష ఒక పెద్ద యుద్ధ రంగం. యెహోషాపాతు వలె మనస్సులో ఒక జడియతో మీరు ఉండవచ్చును. “నేను విజయమును పొందెదనా? ఎలా ఈ పాఠములో ఇంత మార్కు సాధించుటకవుతుంది? ఎలా నేను ఈ పాఠములో నేను విజయము సాధించుటకవుతుంది? ఇంతవరకు దానిలో ఓటమిని చూసాను” అన్నటువంటి ఒక భయం మీ మనస్సులో కలిగియుండవచ్చును. నాడు భయముతో ఉండిన యెహోషాపాతు ప్రభువు వద్ద ప్రార్థించినందువలే మీరు కూడ ప్రార్థించవచ్చును, మీ కార్యములను మనసువిప్పి చెప్పవచ్చును. “నాకు ఏమి చెయ్యవలెనని తెలియడం లేదే, నాకు నీవే దిక్కు. మీరు నాకు జయము అనుగ్రహించుటకు అవుతుంది. మీరు నాకు సహాయము చేయుటకు అవుతుంది” అని ప్రభువు వద్ద మీరు చెప్పేటప్పుడు ఆయన మీకు జయమును అనుగ్రహించును. యెహోషాపాతుకు విజయమునందించిన ప్రభువు మీకు కూడ విజయమును ఇచ్చును. “నేను భయపడక ఆయనను నమ్ముకొనుచున్నాను” అని చెప్పండి.

“నేను భయపడను” అనే ఒక అనుభవమును మీరు పొందుకొనవలెను. ఎలా దానిని పొందుకొనుట? పరిస్థితిని చూసేటప్పుడు భయము మనస్సులో కలుగుతుంది; కాని పరిశుద్ధ గ్రంథమును మీరు చూచునప్పుదు 365 స్థలములలో మరల, మరల “నీవు భయపడకుము/భయపడకుడి” అన్నటువంటి మాటను ప్రభువు చెప్పుచున్నాడు. అనగా ప్రతిరోజు, ‘నీవు భయపడకు కుమారుడా, నీవు భయపడకుము కుమార్తె’ అని చెప్పుచున్నాడు. మనము భయపడుటను ప్రభువు ఇష్టపడుటలేదు. కారణం ఎందుకో తెలుసునా, భయం వేదనకరమైనది. భయం మీ హృదయమును బాధించును.

ఈ భయమే మీ చదువును ఆటంకపరచుచున్నది, ఈ భయమే మీ విజయమును ఆటంకపరచుచున్నది, అందువల్లనే భయపడకండి అని ప్రభువు చెప్పుచున్నాడు.

యేసు పుట్టిన వెంటనే దేవునిదూతల చేత ఈ లోకమునకు చెప్పబడిన వార్త, ‘భయపడకండి, మీకొరకు రక్షకుడు పుట్టియున్నాడు’ (లూకా 2:10) అని. యేసు మరణించి పునరుత్థానుడైనవెంటనే ఈ లోకమునకు చెప్పబడిన మొదటి మాట అదే, ‘భయపడకుడి’ అని.

మీ హృదయములో భయం వచ్చుటకు కారణం ఏమి? ఆలోచించి చూడండి! ఇంతవరకు మీరు చక్కగా చదవకుండా మీ సమయమును వృధాచేసారు, సోమరి తనాన్నికి స్థలమిచ్చారు, తప్పుడైన స్నేహితులకు స్థానమిచ్చి చదవవలసిన సమయమును మీరు జారవిడిచినందువలన నేడు భయం.

సరే ఈ భయం ఎలా తొలగును? ఎప్పుడు తొలగును?

మీరు చేసె ఈ తప్పులను గ్రహించి “యేసయ్యా నన్ను క్షమించండి. నేను తప్పు చేశాను, నేను నా బాధ్యతను సక్రమముగా నిర్వర్తించలేదు, చదవవలసిన సమయములో నేను చదవలేదు. TV మరియు చరవాణి చూసుకుంటూ నేను వ్యర్థముగా నా సమయమును వృధ్ధా చేశాను, నన్ను క్షమించండి” అని మీ లోపములను గ్రహించి ప్రభువు వద్ద తప్పును ఒప్పుకొనునప్పుడు ప్రభువు క్షమించి ఆ భయమును మీ దగ్గర నుండి మార్చును.

**ప్రియమైన యవ్వనస్థులారా! పరీక్ష ఫలితాన్ని గురించిన భయమును యేసయ్య మార్చి వేసారు. ప్రభువుమీద నమ్మకమును కలిగియుండేటప్పుడు ఖచ్చితంగా విజయము నిశ్చయము. “నేను జయిస్తాను, విజయమును పొందుకుంటాను, సాధిస్తాను, యేసు నాతో కూడున్నారు” అని ధైర్యముతో పరీక్ష ఫలితాన్ని ఎదురుచూడండి ప్రభువు అద్భుతము చేయును!**

TECH - 3

# చరవాణిని నియంత్రించు!




## Hello స్నేహితుల్లారా!

మనము సంతోషముగా జీవించుటకు చాలా మార్గాలను వెదకి వెదకి అనుసరించి జీవించుచున్నాము. అయినను ఈ అధునాతన ప్రపంచములో మనము ఎవరో ఒకరి ద్వారా పర్యవేక్షించబడుచున్నాము అన్నటువంటి విషయం మీలో ఎంతమంది తెలుసును. మనము మాట్లాడునప్పుడు నడుచునప్పుడు ఎవరో ఒకరి ద్వారా మనము పర్యవేక్షించబడుతూనే ఉన్నాము.

1 పేతురు 5:8లో "నిబ్బరమైన బుద్ధిగలవారై మెలకువగా ఉండుడి; మీ విరోధియైన అపవాది గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు" అని దేవుని వాక్యము మనలను హెచ్చరించుచున్నది. కాబట్టి మనము అన్నింటికి నిబ్బరము కలిగినవారమైయుండవలెను. మత్తయి 10:16లో "పాములవలె వివేకులును పావురములవలె నిష్కపటులునై యుండుడి" అని ప్రభువైన యేసు మనకు నేర్పించుచున్నాడు.



చరవాణిని నియంత్రించే మనము దానిని జాగ్రత్తగా ఉపయోగించవలెను. చరవాణిలో మనము ఒక app install చేసేటప్పుడు అందులో permission అడిగి popup వచ్చును ఆ సమయము మనము అజాగ్రత్తగా అన్నింటికి allow ఇచ్చి ఎలాగైన క్రొత్త appను ఉపయోగించి చూడవలెను అని తప్పు చేయుచున్నాము. అలా allow ఇచ్చేటప్పుడే కొన్ని appలు మన phoneలో ఉండే కెమెరా మరియు మైక్ వంటివాటిని ఉపయోగించుటకు మనకే తెలియకుండా మనవద్దనే అనుమతి తీసుకొనుచున్నారు. కొన్ని ముఖ్యమైన filesను దాచి పెట్టుటకు vault అని కొన్ని



appsను నమ్మి download చేసేటప్పుడు అదే మన కెమెరాను control చేయుటకు ప్రారంభిస్తుంది. కొన్ని game appలు కూడ అలా మనయొక్క కెమెరాను control చేయుచున్నట్లుగా పరిశోధనలు వెల్లడించుచున్నవి.

మీ యొక్క మొబైల్ కెమెరా ద్వారా మిమ్మల్ని వేరొకరు వేగు చూడవచ్చు. అదిమాత్రమే కాకుండా ఒక వ్యక్తి యొక్క సమాచారములను (Data) వారి ద్వారా దొంగిలించుటకు అవుతుంది. సరే ఒక వేళ మీ యొక్క కెమెరా లేదా మైక్ మీకు తెలియకుండా ఉపయోగించబడుచున్నది అని అనుకొందాం, దానిని ఎలా కనిపెట్టుట అని మీరు తెలుసుకొనకుండా ఉండినట్లయితే ఈ శీర్షిక మీకు మిక్కిలి ఉపయోగకరంగా ఉండబోవుచున్నది.

మీ మొబైల్ పోనును ఒకసారి హ్యాక్ చేసినట్లయితే, ఎక్కడినుంచయినను ఆ హ్యాకర్ మీ యొక్క కెమెరాను on లేదా off చేసేదానికి అవుతుంది. మైక్రోఫోను ద్వారా మీ యొక్క సంభాషణను వినుటకు అవుతుంది. చాయాచిత్రం లేదా వీడియో చిత్రీకరణ కూడ చేయుటకు అవుతుంది. ఇటువంటి విషయములు మీకు దిగులుకలిగించేవిగా మీరు తలంచినట్లయితే, మిమ్ములను వేగు చూచుటను మీరు అడ్డుకోవచ్చును.




మీ యొక్క కెమెరా on అయ్యేటప్పుడంతా చరవాణి యొక్క వెనుకవైపు లేదా ముందువైపు వ్యత్యాసముగా లైట్ వెలుగుతుంది. లేదా కెమెరా యొక్క పనితీరునుబట్టి మీరు తెలుసుకొనవచ్చును. కాబట్టి సెట్టింగ్స్‌లో వెళ్లి అత్యవసరముగా పనితీరును అడ్డగించి వేరే యాప్‌లకు ఇవ్వబడినటువంటి CAMERA PERMISSIONను off చెయ్యండి. ఇందుకు ANDROID ఫోనులో SETTINGS -> SECURITY AND PRIVACY -> PERMISSION MANAGER -> CAMERA అనబడే చోట వెళ్ళి చూసినట్లయితే అందులో యేయే Appలు కెమెరాను ఉపయోగించుచున్నవి అని సమాచారం ఉంటుంది. అందులో మనము అనవసరమైన Appలకు కెమెరా వినియోగాన్ని నిలిపివేయవచ్చును. ఇంకా మీరు అనవసరమైన యాప్‌లను డౌన్‌లోడ్ చేయుటను ఆపివేయవలెను.

ప్రస్తుతమున్న మొబైల్‌ఫోను కెమెరా లేదా మైక్ మనము ఉపయోగించేటప్పుడు DISPLAYలో ఒక ఓరగా పచ్చ రంగు లైట్ వెలుగుతుంది. అప్పుడు మీరు మీ మొబైల్ ఫోనులో కెమెరా లేదా మైక్ వినియోగములో ఉన్నది అని తెలుసుకొనవచ్చును. దీని ద్వారా మీరు తెలుసుకొనని సమయములో మీ యొక్క మొబైల్ ఫోను కెమెరా వినియోగించబడినట్లయితే మీరు సులభంగా తెలుసుకొని అనవసరమైన సమస్యలనుండి తప్పించుకొనుటకు అవుతుంది.

**ప్రియమైన యవ్వనస్థులారా, ఒక వేళ మీ యొక్క చరవాణి ద్వారా ఎవరో ఒకరు మిమ్మల్ని పర్యవేక్షించినను పర్యవేక్షించకపోయినను "ఏ అపాయమును రాకుండ యెహోవా నిన్ను కాపాడును" (కీర్తనలు 121:7) అన్నటువంటి లేఖన వాక్యమునుబట్టి, ఆయన మిమ్మల్ని ఖచ్చితముగా అన్ని అపాయములలోను, కీడులకు తొలగించి కాపాడును. కాని మనము సాతాను వేసేటువంటి తంత్రమైన వలలో చిక్కుకొనకుండా హెచ్చరికతో ఉండవలెను. OK స్నేహితుల్లారా ఈ శీర్షిక మీకు ఉపయోగకరముగా ఉండియుండవచ్చును అని నమ్ముచున్నాను. ఇంకా వేరే ఒక TECH సమాచారముతో వచ్చే నెల కలుసుకుంటాను. ప్రభువే మిమ్మల్ని ఆశీర్వదించునుగాక.**

# వీరముకలిగిన తిమోతి

భాగం – 3




Hello స్నేహితుల్లారా! యేసు క్రీస్తు యొక్క సాటిలేని నామములో మీకు నా ప్రియమైన శుభములు. ఈ లెంట్ రోజులంతా ఎలా గడిచింది? ఈ 40 రోజులు కొన్ని విషయములను ప్రభువు కొరకు వదులుకొనుటకును, మనయొక్క ఆత్మీయ మనిషియొక్క ఎదుగుదల కొరకు ఉపవశించుటకొరకును, మనము ప్రభువైన యేసు క్రీస్తు సిలువలో పడిన పాట్లను ధ్యానించుటకును అప్పగించుకొనియుండెదరు. ఇవి ఈ 40 రోజులతో ఆగిపోకుండా మన జీవితకాలమంతా కొనసాగినట్లయితే మనము ఆత్మీయ ప్రపంచములో పెద్ద మార్పును కలిగించుటకు అవుతుంది.

ఆ విధంగా మార్పును కలిగిన ఒక వీరముకలిగిన యవ్వనస్థుడైన తిమోతిని గురించే మనము వరుసగా చూచుచున్నాము. గడచిన నెల ప్రారంభములో తిమోతియొక్క శిష్యరికమును గురించి, ఆయన గురించిన మంచి సాక్ష్యమును గురించి చూసాము. ఈ నెల మనము ఆయనను గురించి ఏమి చూడబోవుచున్నాము అని any guess? Okay, రండి friends శీర్షికలోనికి వెళ్లుదాము.

## పరిచర్య ఆహ్వానము!

రెండవ సారిగా పరిచర్య నిమిత్తముగా లుస్త్రకు వెళ్లిన పౌలు తిమోతిని గురించిన సాక్ష్యమును, విశ్వాసమును, పరిచర్యమీద కోరికను చూచి ఆయనను తనయొక్క పరిచర్యకొరకు తీసుకొని వెళ్లుటకు కోరారు. (అపో.16:3). దానిని పౌలు తిమోతికి తెలియజేసినప్పుడు తిమోతి యొక్క సమాధానము ఎలా ఉండియుండవచ్చును?

తిమోతి పౌలు యొక్క పరిచర్యలను గురించి బాగ తెలుసుకున్నవారు; అది మాత్రమేనా? పౌలు మొదటి సారిగా లుస్త్రాలో సువార్తను ప్రకటించుటకు వచ్చినప్పుడు, తనయొక్క దేశపువారివల్ల రాళ్లతోకొట్టబడుటను చూసినవ్యక్తి. అలా ఉండేటప్పుడు శోధనలు నిండిన బాటలో వెళ్లుటకు ఆ యవ్వనస్థుడు తీసుకున్న నిర్ణయమే రెండవ సారిగా పరిచర్య నిమిత్తముగా లుస్త్రకు వెళ్లిన పౌలు తిమోతిని గురించిన సాక్ష్యమును, విశ్వాసమును, పరిచర్యమీద కోరికను చూచి ఆయనను తనయొక్క పరిచర్యకొరకు తీసుకొని వెళ్లుటకు కోరారు. (అపో.16:3). దానిని పౌలు తిమోతికి తెలియజేసినప్పుడు తిమోతి యొక్క సమాధానము ఎలా ఉండియుండవచ్చును?





తిమోతి పౌలు యొక్క పరిచర్యలను గురించి బాగ తెలుసుకున్నవారు; అది మాత్రమేనా? పౌలు మొదటి సారిగా లుస్త్రాలో సువార్తను ప్రకటించుటకు వచ్చినప్పుడు, తనయొక్క దేశపువారివల్ల రాళ్లతోకొట్టబడుటను చూసినవ్యక్తి. అలా ఉండేటప్పుడు శోధనలు నిండిన బాటలో వెళ్లుటకు ఆ యవ్వనస్థుడు తీసుకున్న నిర్ణయమే ఏమి? ఒక వేళ వీటన్నింటిని మనస్సులో ఉంచుకొని సంశయించేనా? అదే లేదు.

పౌలు తనయొక్క పరిచర్యకు తిమోతిని ఆహ్వానించిన వెంటనే, తనను రక్షించిన ఆ మహోన్నతునికి పరిచర్య చేయుటకు ఆ యవ్వనస్థుని మనస్సు ఉత్సాహముగా వేగముగా లేచినది. తన ఇల్లు, దేశము, కన్నవారు అని అన్నింటిని వదిలి పరిచర్యకొరకు వెళ్లుటకు, కొంచెం కూడ సంశయించకుండా తనయొక్క అంగీకారాన్ని తెలియజేయుటే వయస్సుగల ఆ యవ్వనస్థుడు.

తిమోతి యొక్క తండ్రిగారు ఒక గ్రీకువాడు అని అంగీకరించి యూదులు అందరు అంగీకరించి యుండినందువలన ఇది ఒక వేళ ఆయన యొక్క పరిచర్యకొరకు ఆటంకము కలుగవచ్చును అని తలంచిన పౌలు, తిమోతిని సున్నతి చేసుకొనునట్లు చేశారు (అపో 16:3). తరువాత, పౌలు లుస్త్రా సంఘమునకు పెద్దలును తిమోతిని సువార్త పరిచర్యకొరకు మిషనరీగా ప్రతిష్టించారు. తిమోతిని తన ఇంటివారివద్దను, తన సంఘస్థుల యొద్దను సెలవు తీసుకొని, తనయొక్క పరిచర్య రంగమువైపు పౌలుతో అడుగుపెట్టారు. తిమోతి అపోస్తలుడైన పౌలుయొక్క బృందమువారితో కలుసుకొని తరువాత వారు ఫ్రుగియా, గలతీయ వంటి దేశములకు సువార్తను ప్రకటించి, త్రోయకు వచ్చారు. ఇక్కడ వైద్యుడైన లూకా ఆయనతో కలుసుకొన్నారు. వీరు వెళ్లిన స్థలమంతా సంఘాలు విశ్వాసములో స్థిరపరచబడి రోజురోజుకు పెరిగెను. (అపో 16:5). సంఘాలలో ఇటువంటి ఆత్మీయ మార్పులను చూసిన తిమోతి యొక్క మనస్సు సంతోషముచేత పొంగినది.




ప్రియమైన నా యవ్వన స్నేహితుల్లార, ఒకవేళ ప్రభువు మనలను పరిచర్యకొరకు పిలిచినట్లయితే మనయొక్క సమాధానము ఎలా ఉంటుంది? ఈ ధృఢసంకల్పము గల యవ్వనస్థుడైన తిమోతి వలె వెంటనే అన్నింటిని వదిలివేసి, ఆహ్వాన ఉద్దేశము వైపు వీర నడక వేయుటకు మీరు readiనా? యేసయ్య కొరకు పూర్తి సమయము పరిచర్య చేసి ప్రకటించవలెనని ఖండితమైనటువంటి నిర్దేశము మనముందుంచలేదు. మనము నివసించే, చదివే, ఉద్యోగము చేసే స్థలములలో కూడ మనము ఒక సువార్తికునిగా ఉండవచ్చును కదా. కాని, మనము యేసయ్యను గురించి చెప్పినట్లయితే తరువాత మనలను ఏమి అంటారు అని సంశయిస్తాము కదా? సాధారణముగా భయపడే స్వభాగము కలిగిన తిమోతి దేనికి సంశయించకుండా, శోధనలకు భయపడక తనను అప్పగించుకున్నందువలన, తన యొక్క మొదటి పరిచర్య ప్రయాణములోనే, వారి చేసిన పరిచర్యలో, వారు చేసిన పరిచర్య ఫలితంగా సంఘములు విశ్వాసములో అభివృద్ధి చెంది పెరుగుటకు చూశారు. నేటికి ఇటువంటి ఆత్మీయ మార్పులను సంఘాలలో మీ ద్వారా ఏర్పరచుటకొరకే ప్రభువు యొక్క కన్నులు మిమ్ములను చూచుచున్నది. సంఘములు మీ కొరకు ఎదురుచూచుచున్నవి. రండి లేచుదాం...! ఆచరించుదాం...!

- వీర శకం కొనసాగును...


# ప్రార్థించే హస్తముతో



ఏప్రిల్ 2024

1. క్యాన్సర్ ద్వారా ఇండియాలో ఒక సంవత్సరమునకు 9 లక్షలమంది మరణించియున్నారు. ఇంకా ఎటువంటి మరణము సంభవించకుండా దేవుని భద్రత కలుగునట్లు ప్రార్థించండి.

2.క్యాన్సర్ ద్వారా ప్రభావితం చెందిన 14.1 లక్షల మంది స్వస్థత పొందుకొనునట్లు, ఇక ఎవరిని ఈ క్రిమి తాకకుండునట్లు ప్రార్థించండి.




3. క్యాన్సర్ రోగము మరలా మన దేశమును వదిలి పూర్తిగా బయలువెళ్లునట్లు ప్రార్థించండి.

4. క్యాన్సర్ రోగము రాకుండా అడ్డగించబడుటకు వ్యాక్సిన్‌లు తయారుచేయబడుటకు, చికిత్సను పొందుకొనేవారికి వైద్య చికిత్సలు త్వరితగతిన చేయబడుటకును ప్రార్థించండి.

5. దేశము మొత్తం ఏర్పరచబడబోవు సుమారు 10 లక్షలు ఓటరు కేంద్రములలోను దేవుని పాలన కలుగునట్లును ప్రార్థించండి.

6. ఇండియాలో గల సుమారు 96 కోట్లమంది ఓటర్లకు తమయొక్క నియోజకవర్గములో సరైన వ్యక్తిని ఎన్నుకొనునట్లు ప్రార్థించండి.

7. దేశము మొత్తం ఉపయోగించబడబోవు సుమారు 30 లక్షల ఓటరు నమోదు యంత్రముల మీద యేసయ్య రక్తమును జల్లి ప్రార్థించునట్లు ప్రార్థించునట్లు.

8. ఓటరు యంత్రములు ఉంచబడే స్థలములలో దేవుని పాలన భద్రత కలుగునట్లు ప్రార్థించండి.

9. సమాచార, సాధనములు తప్పుడు విషయములను లెక్కించి ప్రసారముచేసి ప్రజలను ఆందోళనకు గురికాకుండునట్లు ప్రార్థించండి.

10. దొంగ ఓట్లు వేయకుండా జరుపబడుటకు ఎన్నికల సంఘం మరియు రక్షణశాఖ మెలకువతో పనిచేయుటకు ప్రార్థించండి.

11. ఇండియా మొత్తం జరుపబడుచున్న ఎన్నికల ప్రచారములు సమాధానముతో జరుపబడుటకు ప్రార్థించండి.

12. ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగములో (E.D) పనిచేసే 2100 ఉద్యోగస్థులలోను దేవుని పాలన కలుగునట్లు ప్రార్థించండి.

13. ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగములో ఉద్యోగముచేసే అందరు ఉద్యోగస్థులు నిజాయితీతోను, నీతితోను పనిచేయుటకు ప్రార్థించండి.



14. ఇండియా దేశముయొక్క ఆర్థికవ్యవస్త ఆశీర్వదించబడునట్లు ప్రార్థించండి.

15. నిరుద్యోగులైన పట్టభద్రులకు ఉద్యోగవకాశములు ఏర్పరచబడునట్లు ప్రార్థించండి.

16. ఇండియా దేశములో గల బీద-దీన ప్రజలయొక్క జీవనాధారము ఆశీర్వదించబడునట్లు ప్రార్థించండి.

17. పరిశుద్ధ సంఘాలు లేఖన వాక్యమునుబట్టి నడుచునట్లు, ప్రేమ, తగ్గింపు మరియు శక్తితో నింపబడునట్లు ప్రార్థించండి.

18. సంఘములకు వ్యతిరేకముగా లేచే శత్రువుయొక్క శక్తులు నశించబడునట్లును, సంఘములు కాపాడబడునట్లును ప్రార్థించండి.

19. ఉజ్జీవములో 5 విధములైనటువంటి సేవకులను దేవుడు శక్తితో ఉపయోగించునట్లు ప్రార్థించండి.

20. సంఘములలో కనబడే పారంపర్యములు పూర్తిగా నివారించబడునట్లు, కులము, వరకట్న పాపములు పూర్తిగా మార్చబడునట్లును ప్రార్థించండి.

21. అన్ని సంఘములలో ఉజ్జీవముకొరకును, దేశముకొరకును ప్రార్థించే ప్రార్థన ఆత్మ కుమ్మరించబడునట్లు ప్రార్థించండి.

22. తప్పుడు ఉపదేశములవలన విశ్వాసులను మోసగించబడునట్లు క్రియ చేసే సాతానుయొక్క తంత్రములు నశించబడునట్లు ప్రార్థించండి.

23. పరీక్ష వ్రాసి ఫలితముల కొరకు వేచియుండే ప్రతి విద్యార్థియొక్క
కలలు నెరవేర్చబడునట్లు ప్రార్థించండి.

24. విద్యార్థినీ, విద్యార్థులను ఆత్మహత్యకు ప్రేరేపించే ఆత్మహత్య దురాత్మలు బంధించబడునట్లు ప్రార్థించండి.

25. విద్యార్థినీ, విద్యార్థుల మీద ఎక్కువ ఆశలు పెట్టుకొనుచు వారికి ఒత్తిడిని కలిగించే తల్లిదండ్రుల యొక్క మానసిక స్థితి మార్చబడునట్లు ప్రార్థించండి.



26. ఇండియాలో ఎక్కువగుచున్న హత్యలు నేరములు ఆపబడునట్లు ప్రార్థించండి.

27. హత్య చేసే ఉద్దేశముతో ఉండే వ్యక్తులు విడుదలపొందుకొనునట్లును, రక్షించబడునట్లును ప్రార్థించండి.

28. విద్యార్థినీ, విద్యార్థులను నశింపజేసే పాప బానిసత్వములు పూర్తిగా నశించునట్లును, పాపమును ప్రేరేపించే దురాత్మలు బంధించబడునట్లు ప్రార్థించండి.

29. ఇండియాలో గల విశ్వాసులయొక్క భద్రతకొరకును, వ్యవసాయ భూములు ఆశీర్వదించబడునట్లును ప్రార్థించండి.

30. విశ్వాసుల యొక్క జీవనధారం హెచ్చించబడునట్లును, వారియొక్క అవసరతలను ప్రభుత్వ త్వరితగతిన తీర్చి, విశ్వాసులయొక్క ఆత్మహత్యలు అడ్డగించబడి ఆపివేయబడునట్లును ప్రార్థించండి.





# రైలు ప్రయాణం....

చెన్నై నుంగంబాకం రైలు నిలయం....



విక్కీ, ఆంద్ర రైలులో మాట్లుకుంటూ ఎక్కారు, ఆంద్రయొక్క చరవాణికి వరుసగా ఒకే వ్యక్తినుంచిe
ఆంద్రకు ఆ ఫోనుకాల్ ఎత్తకుండా కట్ చేస్తూనే ఉన్నదానిని చూసిన విక్కీ...

**విగ్గి:** ఆంద్ర... ఆ ఫోనును లిఫ్ట్ చేయిరా.... ఎంతసేపు మ్రోగుతూ ఉంది.

**ఆంద్ర:** రేయ్... అది ప్రచార కాల్ రా. ఎన్నికలు వస్తుంది కదా ప్రతి పార్టీనుంచి ఓటు కొరకు automated call వస్తూనే ఉంటుంది.

**విగ్గి:** అవును, అవును ఈ సంవత్సరం ఎన్నికలు ఉన్నాయి కదా...! మతిమరుపుతో మరిచిపోతున్నా. ఈ సంవత్సరం ఎన్నికలకు ఊరికి పోవాలి.

**ఆంద్ర:** నీకు ఓటు చెన్నైలోనే కదా ఉంది... నువ్వు వేరే ఊరికి వెళ్తాను అంటున్నావు?

**విగ్గి:** నేను ఇప్పుడు ఓటు వేయబోతాను అని చెప్పానా? పనిలో ఒకటే STRESSగా ఉంది. అదే లీవ్ తీసుకుని ఎక్కడికైన వెళ్దాము అని ప్లాన్ చేస్తున్నాను. ఎన్నికలు శుక్రవారం లేదా సోమవారం వచ్చిందంటే బాగ ఉంటుంది, 3 రోజులు వరుసగా లీవ్ దొరుకుతుంది.

**ఆంద్ర** (కోపం కలిగిన ద్వేషముతో): విగ్గి... ఓటు వేయుట మన బాధ్యత. అన్ని కుటుంబములు ఓటు వేయుట ముఖ్యమే. నీవు ఓటు వేయలేదంటే ఆ ఓటు వ్యర్థమై పోతుంది?

**విగ్గి:** అవును, నేను ఒక్కడిని ఓటు వేయలేదంటే ఏమి మార్పు రాబోవుచున్నది, ఏ పార్టీ వచ్చినను మంచి చేయబోవుచున్నారా. అరే పోరా నేను ప్లాన్ చేసేశాను, నువ్వు కూడా కావాలంటే రా.

**ఆంద్ర:** అలాకాదు విగ్గి, ఏ పార్టీ అధికారమునకు వస్తుందో లేదో, వారు మంచిది చేస్తారో లేదో, అదంతా రెండవది. కాని మనము ఓటు వేసినట్లయితే ప్రశ్నించేదానికి అర్హతకలిగిన వారుగా ఉంటాము.



**విగ్గి:** మా పక్కింట్లో కూడ ఓటు డబ్బులు తీసుకునే ఓటు వేస్తారు. దానికన్నా ఓటు వేయకుండా ఉండటమే మంచిది.

**ఆంధ్ర:** ఓటు డబ్బు తీసుకునేది తప్పే, అదే విధంగా మనకు ఓటు హక్కు ఉండి, ఓటు వేయకుండా ఉండుట తప్పే. సాధారణ ప్రజలమైన మనకు ఉండే అతిపెద్ద బాధ్యత ఉత్తరవాదం ఈ ఎన్నికలే. మనము ఓటు వేయలేదంటే, మన దేశమునకు మనమే ద్రోహం చేస్తున్నాము అని అర్థం.

**విగ్గి** (ఆశ్చర్యముతో): అయ్యా ఆంధ్ర, నువ్వంతా ఎన్నికల కమీషనులో ఉండవలసిన వ్యక్తి, తెలియకుండా ఇక్కడుండావు. 2 నిమిషములో నన్ను దేశ ద్రోహి స్థాయికి తీసుకెళ్లి నిలబెట్టావు రా!

**ఆంధ్ర** (నవ్వుతూ) : నిన్ను తీర్చిదిద్దే దానికి నాకు వేరే మార్గము కనిపించలేదురా?

**విగ్గి:** అవును, నీవు ఎవరికి ఓటు వేయబోతున్నావు?

**ఆంధ్ర:** అది చాలా సింపిల్, నేను ముందుగా ప్రార్థన చేస్తాను, మా నియోజకవర్గములో నిలబడే అభ్యర్థులలో నేరచరిత్ర లేనివారు, ప్రజల మధ్యలో మంచి పేరు కలిగినవారా అని చూసి విచారించి, అర్హత కలిగిన అభ్యర్థికి నా యొక్క ఓటును వేయబోవుచున్నాను.

**విగ్గి:** దీనికి ఇంతగా రీసెర్చ్ చేసావా? సరి ఈ సారి నేను కూడ నీవు చెప్పినట్లు TRY చేసి చూస్తాను.

**ఆంధ్ర:** ‘BIBLEలో కూడ యేసు చెప్పియున్నారు.. అని కొన్ని వాక్యములు చెప్పుటకు ప్రారంభించిన వెంటనే.

**విగ్గి** (మైండ్ వాయిస్) : అయ్యో BIBLEను గురించి మాట్లాడేదానికి ప్రారంభించాడే… ఎలా తప్పించుకోవాలి అని ఆలోచిస్తున్నప్పుడే, అతడు దిగవలసిన స్థలము వచ్చినది.. హమ్మయ్యా తప్పించుకున్నాము అని ఆంధ్రవద్ద సెలవుతీసుకుని వెళ్లాడు.

**ఆంధ్ర** (మైండ్ వాయిస్) : ఈ రోజు కావాలంటే నీవు వినకుండా తప్పించుకోవచ్చును, కాని ఎలాగైన ఒక రోజు నీవే వెతుక్కుంటూ వస్తావు అని మనస్సులో చెప్పుకుంటూనే తన స్నేహితునికి చేతులు ఆడించి సెలవుతీసుకున్నారు.

వీరిద్దరి సంభాషణ కొనసాగును.....



యేసు విడిపించుచున్నాడు

**ప్రపంచ ఉజ్జీవ ప్రార్థన కేంద్రము!**

**చిత్తూరులో**
D.No. 2-1016, 1st Floor,
Kamlambal Street,
Readspet, Konga Reddy Palli,
Chittoor, A.P., Pin-517001.
**Ph: 94877 34603.**

**హైదరాబాద్ లో**
No. 6-3-1090/C/4,
Rajbhavan Road, Somajiguda,
Hyderabad - 500 082.
**Ph: 040-4202 4222 / 81060 72222 / 73309 72020**

**తిరుపతి లో**
D.No- 19/8/112/5, 3rd Floor,
Celect mobile shop building,
Opposite to 'Unlimited' showroom,
Hathiramji Colony,
Tirupathi – 517501
**Ph: 94889 38305**

**Timing: 9:00 A.M. to 7:00 P.M.**

దేశం కొరకు ప్రార్థన చేయండి,
అప్పుడు ప్రభువు మీ దుఃఖమును సంతోషముగా మార్చును.

మిమ్మును ప్రేమతో పిలుచుచున్నవారు, **సహో. మోహన్ సి లాజరస్**

# NISUIN BERIYTH

## (వివాహ నిబంధన)

భాగం - 3

'సొంతంగా' తెలుసుకొనుట మరియు దాని ఫలితములు, లోతు యొక్క జీవిత సంఘటన ద్వారా గడచిన నెల సంచికలో ధ్యానించాము. ఇంకొక ఉదాహరణగా సమ్సోనును, ఆయన యొక్క సొంత నిర్ణయము మరియు దాని ఫలితములు (న్యాయాధిపతులు 13-16) నేడు ధ్యానించుదాం.



ఇశ్రాయేలు న్యాయాధిపతులలో ఒకరు సమ్సోను. ఇతని పుట్టుక ఒక విశేష విధముగా దేవదూతచేత ముందుగానే ప్రకటించబడినది. పుట్టుకనుండే దేవునికొరకు నజరేయుని వ్రతము కలిగియున్నవారు. ఇశ్రాయేలును ఫిలిష్తీయుల చేతినుంచి విడిపించి రక్షించు దేవుని చిత్తముతో జన్మించినవారు. కాని సమ్సోను తన యొక్క జన్మవృత్తాంతము మరియు దానియొక్క ఉద్దేశమును ఆలోచించకుండా, ఎవరినైతే నశింపజేయు ఉద్దేశముతో నిర్మించబడ్డాడో, ఆ ఫిలిష్తీయులనుంచి ఒక స్త్రీని తనకు జీవిత భాగస్వామిగా చేసుకొనవలెను అనుకున్నాడు. సమ్సోను యొక్క తల్లిగారు, తండ్రిగారు, సున్నతి లేని ఆ ఫిలిష్తీయులయొద్దనుండి ఒక స్త్రీని చంపవలసినది కదా? మన జనములోను స్త్రీలు లేరా? అని తమయొక్క అయిష్టతను తెలియజేశారు. సమ్సోను తనయొక్క నిర్ణయమును మార్చుకొనలేదు. దేవుని చిత్తమునకు, కన్నవారియొక్క ఇష్టమునకు వ్యతిరేకముగా, తనయొక్క శరీర అవయవమైనటువంటి 'కంటి'కి అనగా స్వార్థమునకు ప్రాముఖ్యతను ఇచ్చి ఫిలిష్తీయులయొక్క దేశమునకు వెళ్లారు. ఒకటా? రెండా? పలు సమస్యలను, గందరగోళములను ఎదుర్కొనుట సంభవించినది.

ఆయన యొక్క 'పొడుపుకథ' విపరీతమయి 30 హత్యలు చేయించింది. మందుపాటు, కోపం, కక్ష్యసాధింపు, ప్రశాంతతను కోల్పోవుట అని పలు సంఘటనలు ఆయన ప్రశాంతతను తెంపివేసింది. ఆశపడిన స్త్రీనో పొందుకొనలేదు. ప్రేమలో ఓటమి, సరే స్నేహమైన ఓదార్పునిస్తుందా అంటే అది కూడా లేదు. స్త్రీ యొక్క స్నేహముచేత సులభముగా శత్రువుల చేతిలో చిక్కుకొని 'కన్నులు' కోల్పోవు పరిస్థితి ఏర్పడినది.

కొంచెం ఆలోచించి చూడండి. ఫిలిష్తీయులకు సమ్సోనుకు నొప్పి కలుగకూడదు అని తలంచి మత్తు సూది ఇచ్చిన తరువాతన కన్నులు పెరికివేశారు? ఫిలిష్తీయులు శత్రువులు, సమ్సోను ద్వారా పలు నష్టములను కలిగినవారు సమ్సోను మీద గల క్రోధముతో, నొప్పి కలిగే కొలది, అల్లాడే కొలదే కదా కన్నులను పెరిగి వేసియుంటారు! “తండ్రిని అపహసించి తల్లి మాట విననొల్లని వాని కన్నులు లోయ కాకులు పీకును పక్షిరాజు పిల్లలు దానిని తినును.” (సామెతలు 30:17) అన్నమాట ప్రకారం, ఏ కన్నులకైతే ప్రాముఖ్యతనిచ్చారో అదే కన్నులు దేవుని చిత్తమునకు వ్యతిరేకముగా సొంతముగా నిర్ణయించుకొనిన నిమిత్తము, తల్లిదండ్రులయొక్క సలహాను నిర్లక్ష్యము చేసినదాని నిమిత్తము క్రూరంగా పీకబడి, ఏదో ఒక పక్షికో, మృగమునతో ఆహారమయి యుండవచ్చును అని ఎంచబడుచున్నది. ఎంత దయనీయం!

సమ్సోను, తరువాత మారుమనస్సు పొంది, విరిగిన మనస్సుతో దేవుని వద్ద బ్రతిమలాడి, కోల్పోయిన బలమును మరల పొందుకొంటారు. తన పూర్తి బలముతో విస్తారమైన ఫిలిష్తీయులు ఏకమైయున్న మందిరపు మూలస్తంభములను కదిలించి, ప్రాణముతో ఉండునప్పుడు అతనిద్వారా చంపబడినవారికన్నా చచ్చేటప్పుడు అతని ద్వారా చంపబడినవారు ఎక్కువమంది అని చెప్పే స్థాయికి చాలా ఫిలిష్తీయులను నాశనం చేసి, మందిరము కూలుటలో చిక్కుకొని తానుకూడ వారితో కూడ మరణిస్తారు. బాగా గమనించండి, సమ్సోను జన్మము యొక్క ఉద్దేశము ఇక్కడ దేవుని ద్వారా నెరవేర్చబడినది. సమ్సోను మారుమనస్సు ద్వారా ఆయన యొక్క పేరు తరువాత విశ్వాసుల జాబితాలో స్థలము పొందినది (హెబ్రీ. 11).

కాని సమ్సోను భార్యను చూడలేదు, ఎటువంటి మంచివాటిని చూడలేదు. ‘సంతతి’ ఆశీర్వాదమును పొందుకొనలేదు. ఒక వేళ సమ్సోను దేవునికి భయపడి తల్లిదండ్రులకు లోబడి, దేవుని ప్రజలైన ఇశ్రాయేలు ప్రజలలో జీవిత భాగస్వామిని ఎంచుకొనియుండినట్లయితే, సమ్సోను కాలములో ఉన్నటువంటి న్యాయాధిపతుల వలె సమ్సోనుకు ముప్పయో, అరవయ్యో పిల్ల సమ్సోనులు



పుట్టియుండవచ్చును. అనేకమైన పిల్ల, పిల్ల బలవంతులను ఇశ్రాయేలీయులు తమయొక్క శత్రువుల మధ్యలో ఎదుర్కొను ధైర్యముతో, సుఖముతో జీవించియుండేవారు? ఇలా ఎన్ని వినాశనములు...

**సమ్సోను యొక్క సొంత నిర్ణయము వలన ఏర్పడిన పర్యవసానములు**

◂ యవ్వనవయస్సులో భార్యతో సంతోషముగా ఉండవలసినవాడికి యవ్వనవయస్సులో అకాల మరణం!

◂ మహావీరునిగా బలము పొందినవారు శత్రువులకు పిండి రుబ్బువాడాయెను!

◂ చూసే వారి మనస్సులను తల్లడిల్లజేయునట్లు గాడిద దవడ ఎముకచేత వెయ్యి మందిని చంపినవాడు, శత్రువులను సంతోషింపజేయుటకు గ్రుడ్డివాడాయెను, పిరికివానిగా వేడుక చూపుట!

◂ భార్యగా నియమించబడినదానిని ఆమె యొక్క తండ్రిని శిక్షకు లోనగునట్లుచేయుట.

◂ 30 హత్యలు, 300 నక్కలతోకతో నిప్పు రగల్చబడి హింసించుట.

◂ ఫిలిష్తీయులయొక్క పంటలు నశించబడినది.

**ఎన్ని వ్యతిరేకమైన పరిస్థితులు...**

**ప్రేమతో, స్వయంగా ఎన్నుకొనుట అవసరమా? ఆలోచించండి!**

(దేవుని చిత్తము చొప్పున ఎన్నుకొనుట అందువలన కలిగే ఆశీర్వాదములతో NISUIN BERIYTH ప్రారంభమవుతుంది)

# నైజముగా నరకం!

భాగం – 3

Hello Friends మనలను నరకమునకు తీసుకొనివెళ్లుటకు సాతాను ఉపయోగించే ఆయుధమే పాపము. అందులో ఒక ఆయుధమైనటువంటి లైంగిక పాపములను గురించి గడచిన నెల స్పష్టముగా తెలుసుకున్నాం. ఏమేమి లైంగిక పాపములు? ఈ sexual sins సమాజములో ఎంతగా పెరిగియున్నది? ఈ పాపములు పెరిగినదానికి కారణం ఏమి? దీని జన్మస్థలం ఏది? ఈ లైంగిక పాపములో పాలుపంచుకొనుటవలన శరీరములోను, మనస్సులోను, కుటుంబములోను, సమాజములోను కలిగే బాధింపులు ఏమి? ఈ పాపమును ఎదుర్కొనుట (జయించుట) ఎలా? అని తెలుసుకున్నాము. ఈ నెల సాతాను use చేసే ఇంకొక ఆయుధమైనటువంటి వస్తువులపైన ఆశ గురించి తెలుసుకొనబోవుచున్నాము.

## వస్తువులపైన ఆశ

వస్తువులపైన ఆశ ఒక పాపం. 'ఏమిటి! వస్తువులపైన ఆశ పాపమా?' ఇన్ని రోజులుగా వస్తువులపైన ఆశ పాపమని తెలియకుండా పోయినదే అని తలంచుచున్నారా? కొంతమంది "వస్తువులమీద ఆశపడుట ఎలా పాపమవుతుంది?" అని అడుగుతారు. వస్తువులపైన ఆశ పాపమే. మనకు ఎల్లప్పుడు బైబిల్ లోనే reference. లేఖనము ఏమి చెప్పుచున్నది అని మనము చూద్దాం.

యెషయా 57:17 వాక్యములో, 'లోభమువలన కలిగిన దోషమునుబట్టి' అని చెప్పబడియున్నది. వస్తువుల మీద ఆశ పడుట అక్రమము. అది పాపము. "వస్తువు ఆశ, వస్తువు ఆశ అని చెప్పుచున్నారే అలా అంటే ఏమి?" కొందరు ఒక వస్తువుని చూసి, దానిని ఎలాగైన కొనవలెను. 'ఆ వస్తువు లేకుండా నేను ఉండలేను' అని చెప్తారు. అటువంటివారు ఆ వస్తువులకు బానిసయ్యారు అని అర్థం. ఎటువంటి కార్యము మిమ్ములను బానిసగా చేస్తుందో అది పాపం. కొందరికి మొబైల్ఫోను మీద ఆశ, ఫోన్ లేకుండా భోజనము చెయ్యరు, నిద్రపోరు. ఏ పని చెయ్యరు. కొందరికి Gadgets పైన ఆశ: అవసరమవుతుందో, అవసరములేదో తీసి పేర్చుకుంటూనే ఉంటారు. ఇంకా కొందరికి Bike, Car, Jewels, Dress etc., ఇలా చాలా చెప్తూనే వెళ్లవచ్చును.

కొలొస్సయి.3:5వ వాక్యములో, 'విగ్రహారాధన ధనాపేక్ష' అని చెప్పబడియున్నది. మీరు వస్తు ఆశకలిగినవారై యుండిన యెడల, విగ్రహారాధన చేయుచున్నారు అని అర్థం. గ్రహం – దేవుడు నిలబడే స్థలం, కొన్ని మాటలలో "వి" చేరినట్లయితే Negativeగా మారుతుంది. "వి" చేరినట్లయితే విగ్రహం. ఏది దేవునిని చూడకుండునట్లు అడ్డగిస్తుందో అది విగ్రహం. వస్తువుపై ఆశ మిమ్ములను దేవునిని చూడలేకుండా అడ్డగించుటవలన లేదా దేవుని నుండి విభజించుటవలన, అది విగ్రహం; అనగా పాపం.

మార్కు 7:22, 23వ వాక్యములో, 'మనుష్యుని హృదయములో నుండి బయలువెళ్లే వస్తువులపైన ఆశ మనుష్యుని అపవిత్రపరచును' అని లేఖనము చెప్పుచున్నది. నేడు కొన్ని ప్రభుత్వ అధికారులు, అధికారములో ఉండువారు Documentsలో ఒకరి Sign వేయుటకు లంచం తీసుకొనుచున్నారు. కొందరు న్యాయాధికారులు లంచం తీసుకొని న్యాయమును



త్రిప్పివేయుచున్నారు. కారణం. వారు హృదయములో వస్తువులపై ఆశ కలదు. లేఖనములో సమూయేలు ప్రవక్తయొక్క కుమారులు వస్తువులపై ఆశపడి, లంచం తీసుకొని న్యాయమును త్రిప్పివేశారు. ఒక మనుష్యునిలోపల వస్తువులపై ఆశ వచ్చినట్లయితే అది అతనిని లంచం తీసుకొనుటకు; దోపిడి చేయుటకు; న్యాయమును మార్చుటకు ప్రేరేపించును.
“లోభి తన యింటివారిని బాధపెట్టును” (సామెతలు 15:27). English – GNB Translationలో, ‘If you try to make a profit dishonestly, you will get your family into trouble’ అని వ్రాయబడియున్నది. యింటివారిని బాధపెట్టును అంటే తన యింటికి సమస్యను కలిగిస్తున్నాడు అని అర్థం.
అదిమాత్రమే కాదు ‘వస్తువులపై ఆశదారులు మరణమునకు పాత్రులుగా ఉన్నారు’ (రోమా 1:29, 32). వస్తు ఆశ మనలను మరణమువైపుగా తీసుకొని వెళ్లును. సొదొమ గొమొఱ్ఱా దేశమును దేవుడు నాశనము చేయుటకు ముందుగా లోతు కుటుంబమును కాపాడుటకు దేవుని దూతలను పంపి వారియొక్క చేతులను పట్టుకొని దేశమును వదిలి బయటికి తీసుకొని వెళ్లి వదిలి ‘వెను తిరిగి చూడకుము’ అని చెప్పారు. కాని లోతు యొక్క భార్య హృదయము దేవుని



వైపు లేకుండా, వదిలి వచ్చిన మేకలు, ఆవులు, గాడిదలు, ఆస్తుల మీద ఉన్నందువలన వెనుకతట్టు తిరిగి చూసి ఉప్పుస్తంభమయి తన కాలమునకు ముందుగా మరణించినది.
సామెతలు. 1:19వ వాక్యము, ‘వస్తువు ఆశ మనుష్యుని యొక్క ప్రాణమును తీయును’ అని చెప్పుచున్నది. అందువలన “ఒకని కలిమి విస్తరించుట వాని జీవమునకు మూలము కాదనెను.” (లూకా 12:15) అని లేఖనము చెప్పుచున్నది.

చూడండి, గేహజీ వస్తువులమీద ఆశతో కుష్ఠరోగిగా మారినాడు. అతని సంతతికిని సంపాదించి పెట్టాడు (2 రాజులు. 5:27). అన్యాయపు సంపాదనచేత వస్తువుమీద ఆశతో పరిశుద్ధాత్మునిచేత అబద్ధము చెప్పి మరణించారు. (అపో. 5:5,10).
కాని ఈ వస్తువు ఆశను ద్వేషించినట్లయితే దీర్ఘకాలము జీవించవచ్చును అని లేఖనము చెప్పుచున్నది. (సామెతలు. 28:16). వస్తు ఆశ అనబడే పాపం ఈ లోకములో జీవించునప్పుడు మాత్రం మనకు బాధింపును కలిగించదు.
మనము మరణించిన తరువాత మన ఆత్మను నరకమునకు తీసుకొనిపోవును. పరలోక భాగ్యమును అడ్డగించును. వస్తు ఆశదారులు దేవునియొక్క రాజ్యమును స్వతంత్రించుకొనుటలేదు అని లేఖనము చెప్పుచున్నది (1 కొరింథీ. 6:10; ఎఫె.5:5) మన శత్రువైనటువంటి సాతాను మనలో వస్తువు ఆశను ఇచ్చి నైసుగా మనలను నరకమువైపు తీసుకొని వెళ్లుటకు తీవ్రముగా కృషిచేయుచున్నాడు.
లేఖనములో దావీదు రాజు కీర్తనలు. 119:36వ వాక్యములో, ‘నా లోభముతట్టు కాక, మీ శాసనములతట్టు త్రిప్పుము’ అని చక్కగా ఒక ప్రార్థన చేయుచున్నాడు.



**మీరు కూడా నాతో కలిసి ప్రార్థిస్తారా?**

**యేసయ్యా, వస్తువులమీద ఆశను గురించి స్పష్టముగా నాకు నేర్పించినందు మీకు స్తోత్రం. నా యొక్క వస్తువుమీద ఆశ పాపమును క్షమించండి, మీ యొక్క పరిశుద్ధ రక్తముచేత నా మమ్ములను శుద్ధీకరించండి, ఆశానిగ్రహమును అనుగ్రహించండి, ఇక వస్తువులమీద ఆశకు స్థలమునిచ్చి నరకమునకు వెళ్లకుండునట్లు, నన్ను పరిశుద్ధముగా కాపాడండి. నా హృదయము వస్తువులమీద ఆశపడకుండ, మీ యొక్క సాక్షులను అనుకొనునట్లు చేయండి, ఆమెన్!**

**Okay Friends, వచ్చె నెల నరకమునకు హేతువైన వేరొక పాపమును గురించి తెలుసుకుందాం.**

# పిల్లలతో వేసవిని గడుపుటకు కొన్ని టిప్స్...

వేసవి సెలవులు ఎప్పుడు వస్తుంది అని ఆసగా ఎదురుచూస్తుంటారు పిల్లలు. కాని, తల్లిదండ్రులు ఈ వేసవి రోజులలో పిల్లలతో ఎలా గడపాలి అని ఆలోచిస్తున్నారా? ఇదిగోండి మీ కొరకు కొన్ని Tips. Try చేసి చూడండి.











- వేసవి సెలవులు ఇచ్చిన వెంటనే ప్రతిరోజుని ఎలా గడుపుదాం అన్నటువంటి సమయపట్టికను పిల్లలతో కలిసి తల్లి చేసుకొనవలెను. వచ్చే సంవత్సరము కొరకైన పాఠ్యప్రణాళిక పుస్తకములు అందుకొరకు ముందుగానే ట్యూషన్ వంటివి తప్పించుట మంచిది.

- తల్లిదండ్రులు వాకింగ్ వెళ్లేటప్పుడు పిల్లలను తీసుకొని వెళ్లండి. ఇంటికి వచ్చిన తరువాత వార్తాపత్రికలనో, జనరల్ నాలెడ్జ్ పుస్తకములనో చదివే అలవాటు వారికి చేయవచ్చును.

- **పిల్లలతో పగలు సమయములో మీ ద్వారా గడిపే దానికి అవుతుందంటే, పక్కింటి పిల్లలతో మీ పిల్లలను ఆట్లాడుటకు అలవరచవలెను. పిల్లలు ఆట్లాడుచున్నారు అని ఒంటరిగా వదిలివేయకుండా వారి యొక్క భద్రతకొరకు వారి వద్ద ఉండుట మంచిది.**

- **మధ్యాహ్న సమయం 2 గంటల సమయం విశ్రాంతి తప్పకుండా పిల్లలకు అవసరము. కళ్ళు మూసుకొని నిద్రపోవలెనని అవసరత లేకుండా. ఆ సమయములో మంచి సమాచారములను కథలను పంచుకొనవచ్చును.**


- సాయంత్ర సమయములో దగ్గరలో గల పార్క్ / గ్రంథాలయం వంటి స్థలములలో తీసుకొని వెళ్లవచ్చును. ఇంక మనము పారంపర్య వస్తువులను తెలియజేసే పర్యాటక ప్రాంతములకు తీసుకొని వెళ్లవచ్చును.

- అనాథశరణాలయం మరియు మానసిక రోగుల సంక్షేమ గృహాల వంటి స్థలములకు తీసుకొని వెళ్లవచ్చును. తమకు లభించిన మంచి జీవితమును మరియు తల్లిదండ్రులు గురించి పిల్లలు గ్రహించుకొనునట్లు ఇది సహకరిస్తుంది.

- పిల్లలతో సమయమును వెచ్చించేటప్పుడు సాధ్యమైనంవతరకు చరవాణి ఉపయోగమును తల్లిదండ్రులు తగ్గించుకొనుటో లేదా నివారించుటో మంచిది. అదేవిధంగా, పిల్లలయొక్క చేతులలోను గ్యాడ్జెట్ వంటివి ఇచ్చుటను నివారించి. మన వారసత్వముగా వచ్చినటువంటి క్రీడలు ఆట్లాడుటకు పిల్లలను ప్రోత్సహించండి.


- పిల్లలకు కోరిక కలిగియుండే పక్షములో శరీరమును బలపరచే ఇండోర్ స్టేడియపు క్రీడలలో వారి యొక్క కోరికను తెలుసుకొని పిల్లలను చేర్పవచ్చును.

# దేవునిపై నమ్మకముతో ఉండినవారు...




## అబ్రాహాము

అబ్రాహాముయొక్క శరీరము మృతతుల్యమైనను, శారాయొక్క గర్భము ఉడిగినను అబ్రాహాము తన యొక్క విశ్వాసములో తొట్రుపడకుండా ధృఢముగాయుండినందువలన. తాను అనేక జాతులకు తండ్రియవుటను నమ్ముటకు హేతువులేకయున్నను, దానిని విశ్వసించారు (రోమా 4:18). అబ్రాహాము 25సంవత్సరములు నమ్మకముతో వేచియుండి, ప్రభువు వద్ద ఆశీర్వాదమును పొందుకొనినది మాత్రమే కాకుండా, లేఖన చరిత్రలో తొలగిపోని స్థానమును పొందుకున్నారు.




## హిజ్కియా రాజు

"అతడు ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాయందు విశ్వాసముంచినవాడు; అతని తరువాత వచ్చిన యూదా రాజులలోను అతని పూర్వికులైన రాజులలోను అతనితో సమమైనవాడు ఒకడునులేడు." (2 రాజులు – 18:5). అష్షూరు రాజు తనయొక్క సైన్యాధిపతి రబ్షాకే ద్వారా, "నీవు నమ్ముకొనుచున్న ఈ నమ్మకము ఏమి?" అని "యెరూషలేము అష్షూరీయుల రాజు చేతికి అప్పగింపబడదు అని చెప్పి నీ దేవుని నమ్మి ఏమారవద్దు" అని హిజ్కియా రాజునకు చెప్పి పంపాడు. హిజ్కియా రాజు దేవుని మీద కలిగియున్న ఆ ధృఢమైన నమ్మకమునకు శోధనకలిగినను ఆ నమ్మకము వదలలేదు.



## దావీదు

దావీదు దేవునిమీద నమ్మకముంచి, ఆయనను నిందించిన గొల్యాతుకు విరోధముగా లేచాడు. కాని గొల్యాతు తన శారీరకబలమును నమ్మాడు. తాను 9 అడుగుల ఎత్తుగలవాడు అని తలంచి గర్వించాడు. తనయొక్క ఈటెను, ఖడ్గమును నమ్మాడు. దావీదు పొట్టివాడు, యవ్వనుడు అని అతనిని నిందించాడు. కాని చివరికి దావీదు చేతిలో చంపబడ్డాడు. ప్రభువు మీద నమ్మకముంచునప్పుడు విజయము నిశ్చయము. (1 సమూయేలు 17వ అధ్యాయం).



## జార్జ్ ముల్లర్

అనేక అనాథ శరణాలయములను ఏర్పరచి ప్రభువు మీద నమ్మకముంచి నడిపించేవారు. ఒక రోజు ఉదయం భోజనమునకు ఆహారం ఏమీ లేదు. ఏదైన కొనాలంటే కూడ చేతిలో డబ్బు లేదు. అన్ని కంచాలు, గ్లాసులు ఖాళీగ ఉన్నాయి. పిల్లలకు ఉదయం భోజనమునకు ఏమి చేసేదని తెలియకుండా ఉన్నప్పుడు, అందరిని కూర్చోబెట్టి, మీరు మాకు ఇవ్వబోయే ఆహారము కొరకు కృతజ్ఞతలు' ఆమేన్ అని చెప్పి ప్రార్థించి ముగించేలోపు తలుపు తట్టే శబ్దము విని తలుపును తెరచినప్పుడు, రొట్టెలను కాల్చువాడు నిలబడియున్నాడు. ఆయన, 'నాకు రాత్రంతా నిద్రలేదు, మీకు భోజనము చెయ్యుటకు మీ కొరకు క్రొత్తదిగా ఈ రొట్టెలను చేసాను' అని అవసరమైన రొట్టెలను ఆయనవద్ద ఇచ్చారు. దానికి కృతజ్ఞతలు చెప్పి ముగించేలోపు మరలా తలుపు తట్టే శబ్దము విని, తెరచి చూసినట్లయితే పాల బండి అనాథశరణాలయమునకు ముందుగా విరిగి పోయినది. దానిని సరిచేయ్యవలెనంటే, దానినుండి అన్ని పాలను బయటికి తియ్యవలెను. కాబట్టి ఈ పాలును తీసుకుంటారా అని అడిగారంట. 'ఆ రోజు అద్భుతముగా ఉదయం భోజనం మాకు అందినది' అని ముల్లర్ చెప్పారంట. ప్రభువు మీద నమ్మకముంచేటప్పుడు ఆయన మనల్ని ప్రతిరోజు పోషించును.